Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 188 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 01-08-2025 పేజీలు :12 వెల :2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

హైదరాబాద్ : రాష్ట్రంలో పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ని సిజె ఐ జస్టిస్ బి.ఆర్ గవాయ్ నేతృత్వంలోని ధ ర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూ చించింది. పార్టీ మారిన ఎంఎల్ఎలపై న్యా యస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. "ఆపరేషన్ సక్సెస్-పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని వ్యా ఖ్యానించింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సు ప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సిజెఐ గవా య్ ఆదేశించారు. కాగా, ఎంఎల్ఎలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యంచేసుకోవచ్చా..లేదా..? అనే అంశంపై వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బి.ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేశారు.

# 3 నెలల్లో తేల్చండి



హైదరాబాద్ : రాష్ట్రంలో పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ని సిజె ఐ జస్టిస్ బి.ఆర్ గవాయ్ నేతృత్వంలోని ధ ర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూ చించింది. పార్టీ మారిన ఎంఎల్ఎలపై న్యా యస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. "ఆపరేషన్ సక్సెస్-పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని వ్యా ఖ్యానించింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సు ప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సిజెఐ గవా య్ ఆదేశించారు. కాగా, ఎంఎల్ఎలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యంచేసుకోవచ్చా..లేదా..? అనే అంశంపై వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బి.ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేశారు.

"పార్టీ మారిన 10 మంది ఎంఎల్ఎలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎంఎల్ఎ అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయా లు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్ని లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు." అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పులో స్పష్టం చేసింది. "స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎంఎల్ఎల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం." అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మంది ఎంఎల్ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన



## ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ నిర్దోషి

ముంబై: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలెగావ్ పే లుళ్ల కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న బిజెపి మాజీ ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పు రోహిత్ సహా మొత్త ఏడుగురు నిందితులనునిర్దోషులుగా ప్రకటిస్తూ ముం బయి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు గురువా రం తీర్పు ఇచ్చింది. ఒదితులకు వ్యతిరేకంగా ఎలాంటి నమ్మదగ్గ, బలమైన సాక్ష్యాధారాలు లేవంటూ కోర్టు వారి ని నిర్దోషులుగా ప్రకటించింది. ఉ గ్ర వాదానికి మతం లేదని, ఏ మతం కూ డా హింసను ప్రోత్సహించదని కోర్టు అంటూ, కేవలం ఊహాగానాలు, నైతి క ఆధారాల ఆధారంగా శిక్షించలేమ ని కోర్టు పేర్కొంది. ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలో చాలా లోటుపాట్లు ఉన్నాయని కోర్టు పేర్కొంది. 'ఈ కేసుకు ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక)చట్టం వర్తించదు. ఈ పేలుడుకు ఉపయోగించిన మో టార్ బైక్ ప్ర జ్ఞా ఠాకూర్ పేరుమీద రి జిస్టర్ అయిందని ప్రాసిక్యూషన్ చేసి న వాదనకు తగిన సాక్షాధారాలు లే వు. బైక్‌కు అమర్చిన బాంబు వల్లే పే లుడు జరిగిందని చెప్పేందుకు కూ డా ఆధారాలు లేవు.

కేవలం ఊహాగానాలు, నైతిక ఆధారాలతో ఎవరినీ కోర్టులు శిక్షించవు. బెనిఫిట్ ఆఫ్ డౌట్ మినహా ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాలు లేవు' తీర్పు ప్రకటించిన సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఆరుగురు మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే క్షతగాత్రులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని కూడా పేర్కొంది. కాగా తీర్పుపై మాజీ ఎంపి ప్రజ్ఞా ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ కేసు

మిగితా 2లో



## రాజ్యాంగాన్ని అవహేళన చేయవద్దు

హైదరాబాద్ : రాష్ట్రంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుపై బిఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సిజెఐకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తరఫున ఎన్నికైన 10 ఎంఎల్ఎలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా..కష్టకాలంలో పార్టీ వెంట ని లిచిన లక్షలాది కార్యకర్తలకు కెటిఆర్ ధన్యవాదాలు చెప్పారు. 20 నెలల నుంచి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు, అప్రజాస్వామిక, అవినీతి రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పార్టీకి అండగా ఉన్న లక్షలాదిమంది కార్యకర్తలు గొప్ప స్ఫూర్తిని చాటారని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గా ల్లో ఉప ఎన్నికలు వస్తాయని, ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పని చేద్దామని కార్యకర్తలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. స్పీకర్ పదవిని అడ్డంపెట్టుకొని రాజ్యాంగాన్ని అవహేళన చేయవద్దని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు.పార్టీ ఫిరాయింపుల పైన రాష్ట్రానికో నీతి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక నీతి, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అవకాశవాద వైఖరిని ప్రశ్నించి తనకు వెన్నుముక ఉందని నిరూపించుకునే అవకాశం రాహుల్‌కు వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామిక సూక్తులను వల్లెవేస్తూ తిరిగితే సరిపోదని, తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన ఫిరాయింపులను తిరస్కరించాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. లేకుంటే

మిగితా 2లో

## సర్కార్ చేతికి కాళేశ్వరం నివేదిక



హైదరాబాద్:కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘో ష్ గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి తన నివేదికను అందజేశారు. కాళేశ్వరం ఎత్తిపోత ల పథకం(కెఎల్ఐఎస్)లో జరిగిన అవకతవకలు, నిర్మాణ లోపాలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ ఏకసభ్య కమిషన్ తన నివేదికను బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని ఎనిమిదో అంతస్థులోని తన కార్యాలయంలో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. క మిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్ దాదాపు 650 పేజీలతో పైగా ఉన్న తననివేదికను మూ డు వ్యాల్యూమ్స్‌ను సీల్డ్ కవర్లలో పెట్టి స్వయంగా రాహుల్ బొజ్జాకు అందజేశా రు. జస్టిస్ ఘోష్ నివేదిక ప్రభుత్వానికి చే రడంతో ముమ్మందు ఎలాంటి పరిస్థితులు ఉంటాయనేది అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. జస్టిస్ ఘోష్

మిగితా 2లో



## సిగాచి ఘటనలో

2లో

## సరోగసి పేరుతో నమ్మించి మోసం..



2లో



## ఇరిగేషన్ భూముల్లో సౌరకాంతులు

నీటిపారుదల శాఖ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు భూముల పరిరక్షణకు తక్షణమే చర్యలు

వాలంతరి, టి.జి.ఇ.ఆర్.ఎల్ భూముల్లో ఆక్రమణల తొలగింపు

హైడ్రా, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో నీటిపారుదశాల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తం గా నీటిపారుదల శాఖ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావే శంలో కూడా ఈ అంశంపై చర్చించినట్లు నీటిపారుదల శాఖ లమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలో నీ టిపారుదల శాఖ భూములు, వాటి ఆక్రమణల అంశంపై నీటిపారుదల

మిగితా 2లో

# 3 నెలల్లో తేల్చండి

అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆ పార్టీ ఎంఎల్ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ పిటిషన్లు దాఖలు చేశారు. బిజెపి శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు వేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణ జరిగాయి. జస్టిస్ బి.ర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్ని క్షాల వాదనలు విన్న అనంతరం ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎం.కె. గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు.

# ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ నిర్దోషి

కారణంగాగత 17 ఏళ్ల పాటు తన జీవితం నాశనం అయిందని, తనను బాధపెట్టిన వారిని భగవంతుడే శిక్షిస్తారని అన్నారు. మరోవైపు తీర్పు పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ హర్షం వ్యక్తం చేస్తూ,' ఉగ్రవాదం ఎప్పటికీ కాషాయం కాదని, భవిష్యత్తులో కూడా కాబోదని వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ తీర్పును తాము హైకోర్టులో సవాలు చేయనున్నట్లు బాధిత కుటుంబాలు తెలిపాయి. మహారాష్ట్రలోని మాలెగావ్ పట్టణంలో 2008 సెప్టెంబర్ 29న ఓ మసీదు వద్ద మోటారు సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు వ్యక్తులు చనిపోగా, మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీకార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది , సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదు అయింది. ఈ కేసులో తొలుత విచారణ ప్రారంభించిన ఎటిఎస్ ప్రస్తుతం 40వ నంబర్ సాక్షి సహా కొంతమంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. ఆ తర్వాత ఎన్ఐఎ కేసు దర్యాప్తును చేపట్టింది.ఈ కేసులో మొత్తం 223మంది సాక్షులను విచారించగా, అందులో 37 మంది అంతకు ముందు తాము ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా మాట్లాడడం గమనార్హం.

# రాజ్యాంగాన్ని అవహేళన చేయవద్దు

రాహుల్ గాంధీ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని హెచ్చరించారు. దేశ ప్రజాస్వామిక చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కోసం బిఆర్ఎస్ తరపున సమర్థవంతమైన వాదనలు వినిపించిన న్యాయవాద బృందానికి ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే.. జై కెసిఆర్! జై తెలంగాణ! అని కెటిఆర్ నినదించారు. రాష్ట్రంలో పార్టీ మారిన ఎంఎల్ఎల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ ఎక్స్ వేదికగా స్పందించారు. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అంటూ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎంఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీష్‌రావు నిలదీశారు.

సుప్రీంకోర్టు తీర్పును బిఆర్ఎస్ స్వాగతిస్తోంది: కె.పి.వివేకానంద పార్టీ మారిన ఎంఎల్ఎల అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్టు బిఆర్ఎస్ ఎంఎల్ఎ కె.పి. వివేకానంద చెప్పారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ చరిత్రలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంపై ముఖ్యమంత్రికి గౌరవం ఉంటే వెంటనే 10 మంది ఎంఎల్ఎలతో రాజీనామా చేయించి.. ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. గతంలో న్యాయవ్యవస్థను శాసించే విధంగా సిఎం వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. "తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ.. సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నా. ఈ మూడు నెలల సమయంలో రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల కోసం మేము మా పని మొదలుపెడతాం" అని కెటిఆర్ పేర్కొన్నారు. కాగా, పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# సర్కార్ చేతికి కాళేశ్వరం నివేదిక

నుంచి కాళేశ్వరం కమిషన్ రిపోర్టులను స్వీకరించిన వెంటనే వాటితో రాహుల్ బొజ్జా సచివాలయానికి చేరుకున్నారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుకు చెప్పి ఒక వ్యాల్యూమ్‌ను చీఫ్ సెక్రెటరీకి అందజేసినట్లు సమాచారం. తదుపరి కాళేశ్వరం కమిషన్ అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది.జస్టిస్ ఘోష్ నుంచి కాళేశ్వరం కమిషన్ రిపోర్టులను స్వీకరించిన వెంటనే వాటితో రాహుల్ బొజ్జా సచివాలయానికి చేరుకున్నారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుకు చెప్పి ఒక వ్యాల్యూమ్‌ను చీఫ్ సెక్రెటరీకి అందజేసినట్లు సమాచారం. తదుపరి కాళేశ్వరం కమిషన్ రిపోర్టు ప్రభుత్వానికి అందినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు తెలియజేసినట్లు తెలిసింది. ఆగస్టులో జరిగే మంత్రివర్గ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పై ప్రభుత్వం చర్చించేందుకు వీలుగా రిపోర్టులను సచివాలయంలో విఐపి లాకర్లలో భద్రపరచినట్లు తెలుస్తోంది.కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్ ప్రభుత్వానికి సమర్పించిన రిపోర్టును ప్రభుత్వం ఆగస్టులో జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెట్టనున్నది. ఆతర్వాత ఘోష్ నివేదికపై న్యాయ సలహా కోసం అడ్వకేట్ జనరల్‌కు పంపించనున్నది. న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకున్న తర్వాత జస్టిస్ ఘోష్ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టనున్నది.కాళేశ్వరం విచారణపై నివేదికను ప్రభుత్వానికి అందజేసిన తదుపరి జస్టిస్ పిసి ఘోష్ మీడియా చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ విచారణ గురువారంతో ముగిసిందని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తనను కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌గా నియమించారు, విచారణ నిర్వహించి తుది నివేదికను ప్రభుత్వానికి అందించానని తెలిపారు. ప్రభుత్వం అంటే కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ అని, నివేదిక ఇవ్వడమే తన పని అని వ్యాఖ్యానించారు. నివేదికపై చర్యలు తీసుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆయన అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, జస్టిస్ ఘోష్ శుక్రవారం సాయంత్రం తన స్వస్థలం కోల్‌కత్తాకు బయలుదేరి వెళ్లనున్నారు.

# ఇరిగేషన్ భూముల్లో సౌరకాంతులు

శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) అంజద్ హుస్సేన్, ఇంజినీర్ ఇన్ చీఫ్(అడ్మినిస్ట్రేషన్) రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జెనరల్ అనిత, హైడ్రా ఎస్పీ అశోక్ తదితరులతో మంత్రి ఉత్తమ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న భూముల పరిరక్షణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతం అయిన భూములను యుద్ధప్రాతిపదికన స్వాధీనం చేసుకుని వాటి చుట్టూ కంచె నిర్మాణాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఎదుర్కొంటున్న భూములను న్యాయస్థానాల్లో గెలిచేందుకు ప్రత్యేక సీనియర్ న్యాయవాది నియామకం చేస్తామన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న ఎంతో వి లువైన వాలంతరి, టిజిఇఆర్‌ఎల్‌భూముల్లో ఉ న్న ఆక్రమణలను తొలగించేందుకు కార్యచరణ రూపొందించాలని అధికారులకు సూచించారురాజేంద్రనగర్ పరిధిలో ఉన్న గండిపేట సమీపంలోని హిమాయత్ సాగర్, కిస్మత్ పుర, రాజేంద్రనగర్ పరిధిలోని వాలంతరి, టిజిఇఆర్ ఎల్‌కు చెందిన 42,6-30 ఎకరాలకు గాను 13,1-31ఎకరాలు కబ్జాకు గురైనట్లు ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందన్నారు. అందులో ఐ.టి.ఐ.ఆర్ అధీనం లో ఉన్న 81.26 ఎకరాల అంశం కోర్టు పరిధిలో ఉండగా, మరో50.13 ఎకరాలు ఆక్రమణకు గురైందని మంత్రి అధికారులకు వివరించారు.ఈ ఆక్రమణ లపై జిల్లా కోర్టులో 20 కే సులు పెండింగ్ లో ఉండగా, హైకోర్టు పరిధిలో మరో రెండు కేసులు నడుస్తున్నాయన్నారు. భూములను పరిరక్షించేందుకు నీటిపారుదల శాఖ పరంగా ప్రత్యేక సీనియర్ న్యాయవాదిని నియమించనున్నట్లు మంత్రి తెలిపారు.

# అండమాన్, నికోబార్ లో బ్యాంక్

కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవుల్లో సహకార బ్యాంకు రుణాలకు సంబంధించిన మోసాలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఒక మాజీ ఎంపీకి సంబంధించి మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ తొలిసారిగా సోదాలు నిర్వహించింది. ఈ కేసు అండమాన్,నికోబార్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఎఎన్ఎస్ సిబి)కి, దాని వైస్ చైర్మన్ కుల్దీప్ రాయ్ శర్మకు సంబంధించినది. కాంగ్రెస్ నాయకుడైన కుల్దీప్ రాయ్ శర్మ కేంద్ర పాలిత ప్రాంతం తరుపున ఎన్నికై 2019-2024 మధ్య పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. మనీలండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ ఏ) కింద ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు పోర్ట్ బ్లేయర్ లోనూ, దాని చుట్టుపక్కల 9




ప్రదేశాలలో, కోల్ కతాలో రెండు ప్రదేశాలలో దాడులు నిర్వహించారు.

అండమాన్ నికోబార్ సహకార బ్యాంక్ రుణాలు, ఓవర్ డ్రాఫ్ట్ ల మంజూరు లో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని తెలిపే పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అండమాన్, నికోబార్ దీవులలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టడం ఇదే తొలిసారి. మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ, ఆయన అనుచరులు సృష్టించిన 15 కంపెనీలు దాదాపు 200 కోట్ల రూపాయలకు పైగా రుణాలను మోసపూరితంగా తీసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అండమాన్, నికోబార్ పోలీస్ క్రైమ్, ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ మనీలాండరింగ్ కేసు నమోదయింది.

# సహకార సంఘాలకు రూ 2 వేల

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన(పిఎంకెఎస్‌వై) బడ్జెట్ కేటాయింపులను రూ 1920 కోట్ల మేర పెంచింది. దీనితో ఇప్పుడీ పథకానికి కేటాయింపుల మొత్తం రూ 6520 కోట్లు అవుతుంది. కేటాయింపుల పెంపుదల నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఆర్థిక వ్యవహారాల కమిటీ నిర్ణయానికి అనుగుణంగా పిఎంకెఎస్‌ఎఫ్ నిధులను పెంచారు. ఈ విషయాన్ని సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. కేంద్ర కేబినెట్ ఈ రోజు సమావేశంలో రైల్వే ప్రాజెక్టుల పనులకు కూడా ఆమోదం తెలిపింది.

6 రాష్ట్రాలలోని 13 జిల్లాలలో నాలుగు బహుళ లైన్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టులపనుల విలువ దాదాపుగా రూ 11,169 కోట్ల వరకూ




ఉంటుంది.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ , ఒడిషా, జారండ్‌ల్లో ఈ ప్రాజెక్టుల ఆమోదం పరిధిలో దాదాపుగా 574 కిలోమీటర్ల దూరం వరకూ నాలుగు లేన్ల ట్రాక్‌లు ఏర్పడుతాయి. . జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి)కి రూ 2 వేల కోట్ల ఆర్థిక సాయం అందించే నిర్ణయానికి కూడా ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 8 లక్షలకు పైగా సహకార సంఘాలకు చెందిన 29 కోట్ల మందికి ఈ సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర సాయం ఉపయోగపడుతుందని మంత్రి మీడియాకు తెలిపారు. ఈ సంఘాలలో అత్యధికులు రైతులే ఉన్నారు.

## సరోగసి పేరుతో నమ్మించి మోసం.. 'సృష్టి' కేసులో కీలక విషయాలు

హైదరాబాద్: యూనివర్సల్ సృష్టి ఐవిఎఫ్ సెంటర్ కే సు రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు వెలుగు చూ శాయి. డాక్టర్ నమ్రత పిల్లల కోసం వచ్చే దంపతులకు పిల్లలు పుట్టరని తప్పుదోవ పట్టించి సరోగసికి వెళ్లేలా ప్రోత్సహించినట్లు తెలిసింది. తన వద్దకు వచ్చిన చాలామంది దంపతులను ఐవిఎఫ్ కాకుండా సరోగసికి వెళ్లాలని చెప్పి పిల్లలను కొనుగోలు చేసి వారికి ఇచ్చినట్లు తెలిసింది. స రోగసికి ఒప్పుకున్న వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు ఒప్పుకున్నట్లు రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. డాక్టర్ నమ్రతకు గాంధీ ఆస్పత్రిలో అనస్థీషియా వైద్యుడిగా పనిచేస్తున్న సదానందం పూర్తిగా సహకరించినట్లు తెలిసింది. రాజస్థాన్ దంపతులు తన ను ఐవిఎఫ్ కోసం సంప్రదించారని, వారికి సరోగసి చెస్తున్నట్లు చెప్పి మోసం చేశానని, వారు డిఎన్ఎ టెస్ట్‌కు పట్టుపట్టగా నిరాకరించి సర్ధిచెప్పానని, వారు వినకపోవడంతో తన కుమారుడు జయకృష్ణతో బెదిరించినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. తర్వాత వారు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని, ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. ఎపికి చెందిన కొందరు ఎఎన్ఎంల సహకారంతో సరోగసి దందా కొనసాగించినట్లు నమ్రమత చెప్పినట్లు తెలిసింది.సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రతను పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. సృష్టి కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఆమెను ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ సికింద్రాబాద్ సివిల్ కోర్టు పదో అదనపు చీఫ్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ నమ్రతను అదుపులోకి తీసుకుని విచారిస్తే సంచలన విషయాలు బయటకి రానున్నట్లు తెలిసింది. ఆమె బయటపెట్టే విషయాలతో మరి కొంతమందిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కస్టడీలో ఇప్పటి వరకు సరోగసి పేరుతో ఎంతమందిని మోసం చేశావని, ఎవరి వద్ద నుంచి పిల్లలను కొనుగోలు చేశారనే విషయాలను రాబట్టేందుకు పోలీసులు సమాయాత్తమవుతున్నారు. డాక్టర్ నమ్రతతోపాటు ఆమె కుమారుడిని కూడా కస్టడీలోకి తీసుకోని విచారించాలని భావిస్తున్నారు.సృష్టి యూనివర్సల్ ఫర్టిలిటీ సెంటర్ (%ాతీబంస్త్రఙ జవత్‌తీవ%) దారుణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆ సెంటర్ డాక్టర్ నమ్రతకు ఐదు రోజులు పోలీసు కస్టడీ విధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ కేసుకు సంబంధించి పలు కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసి చేయకుండానే పలువురు దంపతులను మోసం చేసినట్లు ఆ విషయాన్ని నమ్రత అంగీకరించినట్లు తెలిపారు."రాజస్థాన్ దంపతులనూ సరోసగి పేరుతో నమ్రత (%ాతీబంస్త్రఙ జవత్‌తీవ%) మోసం చేశారు. వాళ్లు డిఎన్ఎ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో విషయం బయటపడకుండా తప్పించుకున్నారు. తప్పును సరిదిద్దడానికి కొన్ని రోజుల సమయం కోరారు. వినకపోవడంతో రాజస్థాన్ దంపతులను తన కుమారుడితో బెదిరించారు. సరోగసి పేరుతో 'సృష్టి' సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసి వేపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఎపిలో కొంతమంది ఎఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం కూడా పూర్తిగా సహకరించారు" అని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## సిగాచి ఘటనలో ప్రభుత్వాకి హైకోర్టు నోటీసులు

పఠాన్ చెరువులోని పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుళ్ల ఘటనలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, 8 మంది ఆచూకి ఇంకా లభించలేదంటూ కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచి పరిశ్రమ సరైన రక్షణా చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ%ొ%ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా చర్చలు ఉండాలనిప్రభుత్వాన్ని ఆదేశించాలన్నారు. ఈ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు చేయించాలన్నారు. ఇప్పటి వరకు మృతుల ఆచూకీ లేని వాళ్ల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రకటించిన పరిహారం చెల్లించలేదని తెలిపారు. పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బయట పెట్టాలని వాదించారు. దీంతో ఈ పిటిషన్‌పై మూడు వారాల్గో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఉన్నత ధర్మాసనం ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. అనంతరం ధర్మాసనం కేసును వాయిదా వేసింది.

## ధర్మస్థళ లో సామూహిక ఖననాలు



కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థళ లో జరుగుతున్న సామూహిక ఖనన దర్యాప్తులో కీలక పురోగతి సాధ్యమైంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా సైట్ నెంబర్ 6 వద్ద జరిపిన తవ్వకాలలో అస్థిపంజరం అవశేషాలను కొనుగొన్నారు. ఆ అస్థి పంజర అవశేషాలు చాలా వరకూ పురుషుడివి అయి ఉండవచ్చునని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ కేసులో ఆధారాలు లభించిన మొదటి ప్రదేశం ఇదే. జూలై 3న ధర్మస్థళ పోలీసు స్టేషన్ లో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో దేశం ఉలిక్కిపడింది.1998 -2014 మధ్య ధర్మస్థళ పట్టణంలో మహిళలు, మైనర్ల మృతదేహాలను బలవంతంగా ఖననం చేశారని, వారిలో చాలా మంది లైంగిక వేధింపులకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని మాజీ పారిశుధ్య కార్మికుడైన ఆ వ్యక్తి పోలీసులకు తెలుపడంతో ప్రభుత్వ యంత్రాంగం సిట్ ను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టింది. బృందం ఆధ్వర్యంలో ఖననం చేశారని భావిస్తున్న ప్రదేశాలలో తవ్వకాలు చేపట్టారు. మొత్తం మీద ఆరో నెంబర్ సైట్‌సంఘటనా స్థలంలో ఉన్న ఫోరెన్సిక్ బృందం తదుపరి పరీక్ష కేసం అవశేషాలను భద్రపరచింది. మరిన్ని వివరాలను సేకరించేందుకు డాగ్ స్క్వాడ్ ను రప్పించారు. చాలా కాలం అయినందువల్ల పర్యావరణ పరిస్థితుల కారణంగా ఎముకలు చెల్లాచెదురయ్యే అవకాశం ఉండడంతో తవ్వకం కార్యకలాపాలలో మరికొంత జాప్యం జరగవచ్చు.ఆ ప్రదేశంలో రెండు మృతదేహాలను ఖననం చేశానని ఆ పారిశుధ్య కార్మికుడు పేర్కొన్నాడు. అస్థి పంజర అవశేషాలు బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయని, ఆధారాల సేకరణ ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో గుర్తించిన ఐదు ప్రదేశాలలో మానవ అవశేషాలకు సంబంధించిన ఆధారాలు ఏవీ లభించలేదు. నేత్రావతి నది వెంబడి ఉన్న ప్రదేశాలలో మొదటి దానిని పారిశుధ్యకార్మికుడి సమక్షంలో తవ్వకాలు జరిగాయి. నీటి ఉప్పెన ఎదురుకావడంతో అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు, రెవిన్యూ సిబ్బంది జేసీబీ యంత్రాంగాన్ని ఉపయోగించి లోతుగా తవ్వినా, ఆ ప్రదేశంలో ఎటువంటి అవశేషాలు లభించలేదు.ఈ కేసులో మొదట పోలీసు ఫిర్యాదు చేసిన పారిశుధ్య కార్మికుడు సామూహిక ఖననాలు,దహన సంస్కారాలు జరిగాయని చెప్పిన, 15 అనుమానిత ప్రదేశాలను గుర్తించిన తర్వాత ఈ తవ్వకాలు మొదలు పెట్టారు. వాటిలో 8 ప్రదేశాలు నేత్రావతి నది ఒడ్డున ఉన్నాయి. మరోమూడు ప్రదేశాలు నది సమీపంలోని హైవే పక్కన ఉన్నాయి. మరో ప్రదేశం నేత్రావతి, అజుకురిని కలిపే రహదారిపై ఉంది. రెండు హైవే సమీపంలో కన్యాడి ప్రాంతంలో ఉన్నాయి. ఆరో సైట్ లో బయటపడిన అస్థిపంజరం అవశేషాలతో ఆ వ్యక్తి చేసిన ఆరోపణల్లో నిజానిజాలు ఎంతో బయట పడవచ్చు.

### 10 మంది ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన 10 మంది స్మగ్లర్లు ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 59/2019 కేసులో 10 మంది ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తమిళనాడు లోని తిరువన్నామలై, వేలూరు జిల్లాలకు చెందిన 1. సి. విశ్వనాథన్, 2. డి సేతు, 3. డి. రమేష్, 4. ఎం. సంపత్, 5. వి.రత్నం, 6. ఎం. బూఛాయాన్, 7. జె. కుమార్, 8. సి. ప్రభు 9. ఎం. సురేష్, 10.. సి.రామర్ కాగా,వీరు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పెరుమాళ్లపల్లి బీటు, టీఎన్ పాలెం సెక్షన్ ఎస్వీఎన్పీ డివిజన్ లో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి 10 మంది స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టుకు హాజరు కాని ప్రభు అనే ముద్దాయికి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే స్పీకర్ ఆఫీస్ పక్కన ఉన్న మధూ కాలనీ లో చినుకు పడితే చిత్తడి,రోడ్స్ మోరీలు బాగు చెయ్యాలీ వీధి దీపాలు ఏర్పాట్లు చెయ్యాలి ట్రైన్స్ ఫార్మాలకు చుట్టు ముళ్ళ కంచాలు ఏర్పాటు చెయ్యాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మున్సిపల్ పట్టణంలోని మధు కాలనీలో వర్షాకాలం సేనకు పడితే చిత్తడి రోడ్ల మొత్తం గుంతల మాయం వీధి దీపాలేక ప్రజలు కాలనీవాసులు అష్ట కష్టాలు చినుకు పడితే పిల్లలకు పాఠశాలకు పోనీ పరిస్థితి. మెయిన్ రోడ్లపై కార్లు బైక్ లు పార్కింగ్ చేయవలసిన దుస్థితి. పిల్లలు స్కూలుకు పోవాలంటే నరకంలో కనిపిస్తుంది ఉదయం టైములో కాలనీలో స్కూల్ విద్యార్థులు ఆటోలు, బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి అనేకసార్లు మున్సిపల్ అధికారులకు సంబంధిత అధికారులకు తెలియజేసిన కాలనీవాసుల సమస్యలు పట్టించుకోవడం లేదు జిల్లా కలెక్టర్, స్పీకర్ వెంటనే స్పందించి తక్షణమే మధు కాలనీలో ఉన్న గుంతల మాయమైన రోడ్లను పూడ్చాలి సిసి రోడ్లు వేయాలి వీధిలైట్లు వేయాలి ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ముల్లకంచెలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా నాయకత్వం ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది లేనిచో అధికారుల కార్యాలయం ముందు ఆందోళన చేస్తామనీ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, కమిటీ సభ్యులు సుదర్శన్, నవీన్ నాయకులు లక్ష్మయ్య శ్రీను వెంకట్ శోభా కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నా

## పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజం

## ఉద్యోగ సమయంలో చేసిన మంచి పనులు ఎప్పటికీ గుర్తుంటాయి

## డి సి ఎం ఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి





సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధిపదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహాజమని,ఉద్యోగ జీవితంలో చేసిన మంచి పనులు ఎప్పటికీ గుర్తుంటాయని డీసీఎంఎస్ రంగారెడ్డి జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకట్ రమణారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ చొప్పరి ఎల్లయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎల్లయ్య లక్ష్మి దంపతులను తోటి సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎల్లయ్య మృదు స్వభావిగా ఉంటూ తోటి ఉద్యోగుల పట్ల ఎంతో స్నేహంగా ఉండేవారని గుర్తుచేశారు.ఎల్లయ్య కార్యాలయంలో చిన్న ఉద్యోగి, పెద్ద ఉద్యోగి అనే తారతమ్యాలు లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ సహాచరులతో పనులు చేయించే వారిని గుర్తు చేశారు. తాండూరు డీసీఎంఎస్ లో పనిచేసే సమయంలో రైతుల వద్ద కొనుగోలు విషయంలో కలెక్టర్ ప్రశంసలు అందుకున్న వ్యక్తి ఎల్లయ్య అని గుర్తు చేశారు. ఉద్యోగంలో మంచిపేరు తెచ్చుకున్న మాదిరిగానే తన శేష జీవితాన్ని కూడా సుఖసంతోషాలతో గడపాలని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొట్టిముక్కల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు నర్సింహారెడ్డి, నర్సింహులు, అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్.ఆంజనేయులు, సురేందర్, నాయకులు ఆర్.శ్రీనివాస్, మల్లేశం, పాండు, విఠలయ్య అనంతయ్య, పర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాద యాత్ర లో పాల్గొన్న వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి...



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... తెలంగాణ రాష్ట్ర భారీ పరిశ్రమలు మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల. శ్రీధర్ బాబు గారు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి గారు, తాండూర్ శాసనసభ్యులు శ్రీ బుయ్యాని మనోహర్ రెడ్డి గారితో పాటు పరిగి లో నిర్వహించిన జనహిత పాదయాత్ర కార్యక్రమంలో రంగాపూర్ నుండి పరిగి వరకు పాదయాత్ర లో పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం.. కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్పీ ఫైర్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కార్పొరేట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బహుజనులకు తీరని అన్యాయం చేస్తుందంటూ ఆర్ఎస్పీ మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం పెట్టి ప్రతి నియోజకవర్గం నుండి ఎస్సీలను వ్యాపారరంగంలోకి అడుగుపెట్టేలా చేసి, ఎవరి కాళ్ల మీద వాళ్లు ఆత్మగౌరవంతో నిలబడేలా చేసింది. అంతేకాదు, ఎస్సీలు పారిశ్రామిక రంగంలో రాణించాలని, కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇయండి) లో 40 శాతం మినహాయింపును ఇచ్చి ప్రోత్సహిస్తే.. తాజాగా గురుకులాల టెండర్లలో కూడా ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వలే. రేవంత్ రెడ్డి -కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇయండి మినహాయింపు లేకుండా చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంట్రాక్టర్లుగా పనికిరారని పరోక్షంగా చెబుతూ వివక్ష చూపుతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున్ ఖర్గేను తీసుకొచ్చి, దళిత బంధు పథకం కింద ఎస్సీలకు 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల్లో 18 శాతం రిజర్వేషన్లు ఇస్తామని 18 నెలల కాలంలో ఒక్క కాంట్రాక్ట్ కూడా ఎస్సీ, ఎస్టీ లకు ఇవ్వలేదు. అందుకే రేవంత్ రెడ్డి సర్కార్, కాంగ్రెస్ పార్టీ దళితులకు వ్యతిరేకమైనవి. ఖర్గే గారు మీ మోసాన్ని మా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. ఇంకా సిగ్గు లేకుండా పాదయాత్రలు చేస్తరంట! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి...వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.
గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు హౌసింగ్ అధికారులతో వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీ ల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన పనులు పురోగతి లో ఉండాలని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశమని , జీవితంలో సొంత ఇల్లు ఉంటె సమాజంలో వారికీ ఒక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.. జిల్లా లో ఇప్పటివరకు 11,785 మంజూరు అయ్యాయని, 5,778 గ్రౌన్డింగ్ అయ్యాయని ,882 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. గతం లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఇండ్లు మంజూరు అయిన వారికీ బిల్లు తీసుకున్న లబ్దిదారులకు రెండవ సారి అవకాశము లేదని అన్నారు. స్లాబు లేవల్ వరకు జరుగుతున్న పనులు త్వరగా పనులు పూర్తి చేయాలి.ఇప్పటివరకు అయినంత వరకు బిల్లులు జమ అయ్యా యని .వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులలో వేగం పెంచాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఇందిరమ్మ నిర్మా ణ పనులు త్వరగా జరిగేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను కోరారు.

అనంతరము పి డి హౌసింగ్ అధికారి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయము తో ఎన్ని సమస్యలు ఉన్న హౌసింగ్ స్కీం ప్రోగ్రాం ను ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇ స్తుందని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు..
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,పి డి హౌసింగ్ కృష్ణయ్య, ముక్రం బాబా, డి ఇ సయ్యద్ సాజిద్ , తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..సత్యమేవ జయతే - కోరుట్ల కోరుట్ల : బీసీ రిజర్వేషన్ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకు కపట నాటకానికి తెరతీసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటనలు చేయడం మసిపూసి మారేడు కాయ చేయడమేనన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో మైనార్టీలకు 10 శాతం వాటా కల్పించడాన్ని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అమోదించదన్నారు.
బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కుంటి సాకులు చెబుతూ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టివేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలకు నిరసనగా ఆగస్ట్ 2న హైద్రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలు అధిక సంఖ్యలో హజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
సమావేశంలో పార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, నాయకులు గుంటుక సదాశివ్, మాడవేణి నరేష్, పెండెం గణేష్, చిరుమల్ల ధనుంజయ్, కంఠం ఉదయ్, ఎర్ర రాజేందర్, తిరుమల వాసు, బెక్కెం అశోక్, మైదం సత్యనారాయణ, గెల్లె నర్సయ్య, కోడూరి రమణ, ఉప్పులూట్ రాఘవులు, రాజరాపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఎండి.శఈదుద్దీన్ కు ఘనంగా వీడ్కోలు సభ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ...కే నారాయణ రెడ్డి..

## పోలీస్ శాఖలో 38 సం" అంకితభవంతో సేవలందించిన శఈదుద్దీన్...

## శఈదుద్దీన్ సేవలు పోలీస్ యువ సిబ్బందికి స్పూర్తిదాయకం ...

## ఎస్పీ కె.నారాయణరెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... :వికారాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నందు ఎస్ఐగా విశేష సేవలందించి, పదవీ విరమణ పొందుతున్నఎస్ఐ ఎండి.శఈదుద్దీన్ ను బుధవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎండి.శఈదుద్దీన్ ను సన్మానించారు.
ఎండి.శఈదుద్దీన్ ఉమ్మడి మెదక్ జిల్లా పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించారు. అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొంది, మొత్తం 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎండి.శఈదుద్దీన్ సుదీర్ఘ సేవలను, అంకితభావాన్ని, మరియు క్రమశిక్షణను ఎంతగానో కొనియాడారు. "38 ఏళ్లకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం నిజంగా ప్రశంసనీయం. ఆయన సేవలు యువ సిబ్బందికి ఎంతగానో స్పూర్తిదాయకం," అని ఎస్పీ అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో సవాలుతో కూడుకున్నదని, కుటుంబ సభ్యుల సహకారం లేనిదే ఇంత సుదీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేయడం సాధ్యం కాదని, వారి త్యాగాలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ ఒక ముఖ్యమైన ఘట్టమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేస్తున్న ఎండి.శఈదుద్దీన్ కి ఎస్పీ అభినందనలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎండి.శఈదుద్దీన్ ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి.మురళీధర్ , ఏఓ జోతిర్మని జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, ఇతర పోలీస్ అధికారులు, డి.పి.ఓ. సిబ్బంది, మరియు ఎండి.శఈదుద్దీన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి ఖానాపూర్ లో పశు వైద్య శిబిరం ఏర్పాటు.







సత్యమేవ జయతే/హత్నూర హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ, సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచితంగా పశు వైద్య శిబిరాలు గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచారకులు డాక్టర్ వసంత కుమారి హాజరై పాడి రైతులకు గొర్రెల కాపరులకు వర్షాకాలం వ్యాధుపై తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రాణాంత వ్యాధులు గొర్రెలకు మేకలకు పశువులకు సంభవిస్తాయని అన్నారు. ఈ వ్యాధుల వల్ల పశువులు గొర్రెలు నిరసించి చనిపోయే ప్రమాదం ఎక్కువయ్యాయన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోతారని పాడి పశువుల పట్ల తగుజారులు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గొంతువాపు జబ్బ వాపు పొడుగు వాపు నీలి నాలుక వ్యాధి వంటివి ఎక్కువ ప్రభావం చూపుతాయన్నారు. పశువులను జాగ్రత్తగా గమనిస్తూ ఏదైనా తేడా కనిపిస్తే సమీపంలోని వైద్యులను సంప్రదించి వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోచ వ్యాధులకు చికిత్సకు 20 చూడి నిర్ధాణ పరీక్షలు, దూడలకు నటల నివారణ మందులు 75, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు 685, నీలి నాలుక వ్యాధి నివారణకు 985 ఈ కాలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సహాయ సంచాలకులు డాక్టర్ పున్నయ్య, సత్యసాయి సేవా సమితి సంచాలకులు పార్థసారథి ఈశ్వర రావు కృష్ణ పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ హేమలత డాక్టర్ సంధ్యారాణి ఫార్మా కంపెనీ మేనేజర్ అభిలాష్ రెడ్డి, సిబ్బంది మొయిజుద్దీన్, భాగ్యలక్ష్మి సంగమేశ్వర్ రెడ్డి సుధాకర్ నాగేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం:-జనహీత పాదయాత్ర కాంగ్రెస్"పార్టీతెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్".





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..
జనహిత పాదయాత్రలో పరిగి ఎమ్మెల్యే" టీ ఆర్ ఆర్ ..పరిగి మండలం రంగాపూర్ గేట్ నుండి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజల వద్దకు జనహీత పాదయాత్ర" లో
పార్టీతెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి "మీనాక్షి నటరాజన్" టీపీసీసీ ప్రెసిడెంట్ "మహేష్ కుమార్ గౌడ్"లి గారు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ %ం% మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య"
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# విదేశీ వాణిజ్య ఒప్పందం మన దేశ ప్రయోజనాలకు ప్రమాధకరం.





. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..మోడీ ప్రభుత్వం విదేశీ వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై సంతకం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాద ఆదేశాలకు లొంగిపోతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ విమర్శించారు. వ్యవసాయం, పాడి, ఆహార మార్కెట్ రంగాలకు ద్వారాలు తెరవడంతో ఇది మొత్తం ప్రజల, దేశం ప్రయోజనాలను దెబ్బతీస్తుందని తెలిపారు. ఎఫ్‌టిఎ 2025 ఆగస్టు ఒకటి నాటికి అమల్లోకి రానుందని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లను అంగీకరించి, జిఎం ఆహారాలు, ఆహార మార్కెట్లలో ఎంఎన్‌సి చొరబాటుతో సహా ఆహారం, పాల వస్తువుల దిగుమతులను పెంచడానికి తీసుకున్న చర్యలను వ్యతిరేకించాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు %ు% శ్యామయ్య అధ్యక్షతన వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు – పరిష్కారాలు అనే అంశంపై సెమినార్ జరిగింది. ముఖ్య అతిథిగా శోభన్ హాజరై మాట్లాడారు. అమెరికా పౌరుడి తలసరి వార్షిక ఆదాయం 43,239 డాలర్లు. ఆ దేశంలో వ్యవసాయంపై ఆధారపడినవారు దాదాపు 12 లక్షల మంది మాత్రమే. రైతుల సాగు ఖర్చులపై అక్కడి ప్రభుత్వం 110 శాతం పంట సబ్సిడీనిస్తుంది. మన దేశంలో8 శాతానికి మించి సబ్సిడీలను ఇవ్వడం లేదని అన్నారు. మన దేశ మార్కెట్ లలో అమెరికన్ కంపెనీలు ప్రవేశిస్తే ప్రస్తుత ధరకన్న తక్కువకు అమ్మితే మన రైతు బ్రతకగలుగుతాడా అని ప్రశ్నించారు. ఈ సుంకాలతో పోటీ పడలేక దివాళా తీస్తారని అన్నారు. ఇంగ్లాండ్‌తో చేసుకున్న భారత స్వేచ్ఛావాణిజ్య ఒప్పంధం జాతీయ ప్రయోజనాలకు ప్రమాధకరం. వ్యవసాయం, మధ్యతరహా పరిశ్రమలకు పలు సవాళ్ళను తెస్తుంది. రైతులు, మత్స్య కారులు, పశు పెంపకం దార్లు వివర్శిస్తున్నప్పటికీ
గొర్రెలు, సాల్మన్ చేపలు, సాఫ్ట్ డ్రింక్, చాక్లెట్స్, బిస్కెట్లు, వైద్యపరికరాలు, కాస్మొటిక్ లు, విద్యుత్ యంత్రాలు, అంతరిక్ష పరికరాలు మన మార్కెట్‌లోకి పెద్ద ఎత్తున ఏ ఆటంకాలు లేకుండా దిగుమతి అవుతాయని ఇంగ్లాండ్, భారత ప్రభుత్వాల ప్రకటన. ఇవి రైతులు, మత్స్యకారులు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సవాళ్ళుగా మారతాయి. ముఖ్యంగా ఆహార శుద్ధి పరిశ్రమలు దెబ్బతింటాయి.
గత ఒప్పంధాల మాదిరిగానే ఇప్పటి ఒప్పంధం ఉంది. భారత వ్యవసాయం, తయారి రంగాలల్లో సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇటువంటి ఒప్పంధాలు కనీసం పార్లమెంట్‌లో చర్చకు నోచుకోకుండా చేసుకోబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మరో సామ్రాజ్యవాద పాలనకు దేశంలో అవకాశం కల్పిస్తుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ఒప్పంధం నుండి వై తొలగాలి. అలాగే, అమెరికాతో జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంధ చర్చలనుండి తప్పుకోవాలి. మన రైతుల ప్రయోజనాలను కాపాడాలి. ఎరువుల కొరతను రైతులు ఎదుర్కుంటున్నారు. 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. అందువల్ల సాగులో యాజమాన్యం నిర్ణయాలు ఆచి, తూచింతేసుకోవాలి. సాగు అంటే కేవలం పంటల్ని పండించడం కాదు. పంటల సాగులోవచ్చే ఉప ఉత్పత్తులను వినియోగించుకుంటూ ఇతర ఉత్పత్తులైన పాడి పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం చాలా ముఖ్యం. పంటల ఎంపికలో వాతావరణ ఒడిదుడుకులను ఎదుర్కొనే విధంగా ఉండాలి. సాగునీటి వనరులు పొదులుగా, పంటల రక్షణకు ఉపయోగపడే విధంగా వాడుకోవాలి. వరి స్థానంలో పప్పు ధాన్యాలు, నూనె గింజలు సాగును చేపట్టాలి. బోర్లు,బావుల కింద తక్కువ నీరు అవసరమయ్యే పైర్లను సాగు చేయాలి. నీరు నిల్వ అంతగా ఉండని భూముల్లో పత్తిని వేయరాదు. బోర్లు, బావుల కింద స్వయంగా శ్రమతో పండించుకునేవారు, అధిక విలువ ఇవ్వగల కూరగాయలను పండించుకోవాలి. మార్కెట్ ఒడిదుడుకులను, వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా పండ్ల తోటలను పెంచుకోవాలి. పశుపోషణ స్థిర ఆదాయం ఇస్తుంది. చిన్న, సన్నకారు రైతులు పశుపోషణను సాగులో అనుబంధ వృత్తిగా చేపట్టాలి. దీనికోసం నీటి వసతి గల భూమిలో కొంత భాగం పశు గ్రాస పెంపుకు కేటాయించాలి. పెరటికోళ్ళ పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే గొర్రెలు, మేకల పెంపకాన్ని చేపట్టాలి. గొర్రెలు, మేకల పెంపకంలో బహిరంగ ప్రదేశాల్లో తిప్పి మేపే బదులు దొడ్లోనే మేపాలి. సాగులో ఉత్పత్తి ఖర్చును తగ్గించుకునే ప్రభుత్వం చేయాలి. సొంత విత్తనం వాడకం ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి ఒక మంచి ఉదాహరణ. విత్తన శుద్ధి సస్యరక్షణ ఖర్చును తగ్గిస్తుంది. భూ ఆరోగ్య కార్డులు సూచించిన విధంగానే ఎరువులను వాడాలి. అధిక రసాయనిక ఎరువుల వాడకం అలవాటు తగ్గించుకోవాలి. పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకాల్ని అనుబంధ సాగు చేపట్టినప్పుడు , సేంద్రీయ ఎరువు కమతం స్థాయిలోనే అధికంగా వస్తుంది. సమగ్ర పోషణ యాజమాన్యం పైర్ల ను చీడ, పీడల నుండి రక్షిస్తూ సస్య రక్షణ యాజమాన్య ఖర్చును తగ్గిస్తుంది. సస్య రక్షణ యాజమాన్యంలో కంపెనీల ప్రచారాన్ని నమ్మకూడదు. దగ్గరలో ఉన్న వ్యవసాయ శాఖ, వ్యవసాయ నిపుణుల సూచనల ఆధారంగా చేపట్టాలి. వ్యవసాయ రంగాన్ని, ఆహార ధాన్యాల ఉత్పత్తిని, పాడి రంగాన్ని దెబ్బతీసే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం, చౌక దిగుమతులను వెనక్కి తీసుకోవాలి. సమాఖ్య హక్కులను బలహీనపరిచే, ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్ స్వాధీనం చేసుకోవడాన్ని ప్రోత్సహించే కార్పొరేట్ అనుకూల ఎన్ పిఎఫ్ఎఎంను రద్దు చేయాలి. అన్ని పంటలకు సి2ప్లస్50 శాతం కనీస మద్దతు ధర ఇవ్వాలి. రైతు ఆత్మహత్యలను నివారించడానికి రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ చేయాలి. విచక్షణారహితంగా భూసేకరణ, భూ సమీకరణ పథకాలు, పారిశ్రామిక నమూనా టౌన్‌షిప్‌లు ఆపాలి. భూసేకరణ చట్టం 2013ను అమలు చేయాలి. విద్యుత్‌ను ప్రైవేటీకరించకూడదు. స్మార్ట్ మీటర్లను బిగించొద్దు. అన్ని గ్రామీణ గృహాలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలి.
ఈ సెమినార్ లో.. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామయ, జిల్లా కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్, ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, సతీష్, లక్ష్మయ్య బొజ్జాయా వల్యానాయక జమలోదిన్, అనసూయ లక్ష్మి రాజు బస్వరాజు శ్రీనివాస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కిచెన్ షెడ్ ని ప్రారంభించిన సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే





సత్యమేవ జయతే న్యూస్ నర్సాపూర్ కౌడిపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సరస్వతి మాతకు పూజ కార్యక్రమం అనంతరం, దాత పోల నవీన్ కుమార్ జన్మదిన సందర్భంగా స్కూలుకు సంబంధించిన కిచెన్ షెడ్ 70 వేల రూపాయలతో నిర్మించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సపూర్ శాసన సభ్యురాలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు కిచెన్ షెడ్ ని ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత నవీన్ ఆదర్శంగా తీసుకొని ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేయాలని వారు తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్,కరీముల్లా, మాజీ జిల్లా కోఆప్షన్ నెంబర్ మనసుర్ గారు, సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి గారు, హెడమాస్టర్ రాధికా, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జగన్,మాజీ జడ్పీటీసీ అమర్ సింగ్ మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, కాంతారావు,నాయికోటి రాజు, సంతోస్,మాజీ ఎంపీటీసీ కిషోర్ గౌడ్,సందీప్ ముదిరాజ్ పుండరికం, దుర్గ గౌడ్, జగన్ నాగయ్య సార్ రామాంజనేయులు, ప్రతాప్ గౌడ్ శ్రీనివాస్,రవిసాగర్,శేకులు మొగుల గౌడ్ ఆంజ గౌడ్ పాల్గొన్నారు

## నేటి నుండి తల్లిపాల వారోత్సవాలు

### - ప్రతి అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు

### - నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ఈ నెల 1వ నుండి 7వ తేది వరకు నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినున్నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ 1- 7 వరకు వారం రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించి గర్భిణులు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన మూడు రోజులపాటు వచ్చే ముర్రుపాలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని కచ్చితంగా ముర్రుపాలను బిడ్డకు తాగించాలని సూచించారు. ఈరోజు నర్సాపూర్ పరిధిలోని నర్సాపూర్ కౌడిపల్లి శివంపేట%ష్ట్రఅ–శ్రీఖజూ ష్ట్రవ%ు తూప్రాన్ మనోహరాబాద్, మండలాల అంగన్వాడీ టీచర్లకు %ంవష–ˆశీతీ% సమావేశాలలో %ంబజూవతీజఅంశీతీ ం% పాల్గొని , ప్రతి అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలియపరిచారు

## నేటి నుండి తల్లిపాల వారోత్సవాలు

### - ప్రతి అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు

### - నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ఈ నెల 1వ నుండి 7వ తేది వరకు నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినున్నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ 1- 7 వరకు వారం రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించి గర్భిణులు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన మూడు రోజులపాటు వచ్చే ముర్రుపాలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని కచ్చితంగా ముర్రుపాలను బిడ్డకు తాగించాలని సూచించారు. ఈరోజు నర్సాపూర్ పరిధిలోని నర్సాపూర్ కౌడిపల్లి శివంపేట%ష్ట్రఅశ్రీఖజూ ష్ట్రవ%ు తూప్రాన్ మనోహరాబాద్, మండలాల అంగన్వాడీ టీచర్లకు %ంవషశీతీ% సమావేశాలలో %ంబజూవతీజఅంశీతీ ం% పాల్గొని , ప్రతి అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలియపరిచారు

సత్యమేవ జయతే



## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలి

### - డిప్యూటీ డీఎంహెచ్‌వో



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాలలో ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సుధాకర్ నాయక్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిగురువారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన పర్యవేక్షణ, నియమిత వైద్య సేవలు, ప్రభల జ్వరాల నివారణకు నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంచేందుకు క్యాంపులు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు సంబంధించిన రిజిస్టర్స్, ల్యాబ్, వార్డులు, మెడిసిన్ స్టాక్, శానిటేషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఝాన్సీరాణి , సీహెచ్ వోలు జయమేరి, మోటేశ్వర్లు, సూపర్ వైజర్లు రమాదేవి, తార, ల్యాబ్ టెక్నీషన్ హకీమ్, సిబ్బంది దౌలత్, నర్సింగ్ ఆఫీసర్ జయలక్ష్మి ఉన్నారు .

- మాదారంలో వైద్య శిబిరం..

మండలంలోని మాదారం టౌన్ షిప్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 32 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. 22 మందికి బీపీ, 19 మందికి మలేరియా, 10 మందికి షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం పద్మ, గ్రామ కార్యదర్శి సౌందర్య, ఆశ కార్యకర్త మల్లేశ్వరి, ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఉద్యోగుల కోసం శంకర్ గౌడ్ అందించిన సేవలు అభినందనీయం



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : పీఏసీఎస్ ఉద్యోగుల కోసం చేసిన సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ గౌరవ అధ్యక్షుడు రూప్ సింగ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో, తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు బొంగోని శంకరయ్య గౌడ్ పదవీ విరమణ అభినందన సభ కార్యక్రమాన్ని కనుకుల గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి ఉద్యోగుల సంఘం నాయకులు, తోటి ఉద్యోగులు, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు హాజరై బొంగోని శంకరయ్య గౌడ్-లక్ష్మి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రూప్ సింగ్ మాట్లాడుతూ శంకరయ్య గౌడ్ జీవో నం.44 కోసం ఎంతో కష్టపడడం జరిగిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు కోట వీణ రాజమల్లారెడ్డి, జూపల్లి సందీప్ రావు, నాయకులు మీసా అర్జున్ రావు, లింగారెడ్డి, బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, సేల్స్ ఆఫీసర్ వంశీకృష్ణ, సహకార అధికారులు. వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, సీఈవోలు వల్లకొండ రమేష్, బూరుగు సంతోష్, విక్రమ్, రవీందర్ రెడ్డి, మధుమోహన్, పాలకవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా నేరాలకు పాల్పడితే చర్యలు..

### - ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

### - పలు స్థావరాలపై మూకుమ్మడి దాడులు



సత్యమేవ జయతే - ఎల్లారెడ్డిపేటఎల్లారెడ్డిపేట : గుడుంబా తయారీ, విక్రయం, రవాణాలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం మండలంలోని పలు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా, తయారీకి ఉపయోగించే ముడి సరుకులను పట్టుకున్నట్లు తెలిపారు.

కిష్టునాయక్ తండా ,అల్మాస్పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో దాడులు నిర్వహించి 300 లీటర్ల పానకం ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లం 10 కిలోల పటిక, 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరచుకున్నట్లు చెప్పారు. ఇందుకు కారణమైన వారిపై మూడు కేసుల నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా తయారీకి సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఎస్ఐ శైలజ, సిబ్బంది రాజు, కిషోర్, మల్లేష్, వర్మ, హమీద్, సుమన్, రాకేష్ పాల్గొన్నారు.

## ల్లన్న ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తం

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : పెద్దపల్లి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీని ఎమ్మెల్యే విజయ రమణారావు గురువారం అభినందించారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను తన నివాసంలో కలిశారు. ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేసి అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భావంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను



పెంపొందించేందుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించుకోవాలి..

### - పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించుకుంటూ నేరాల నియంత్రణకు అవసరమైతే కఠినంగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ కరణాకర్ సూచించారు. అంతర్గాం పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసుల నమోదుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పచ్చదనం కోసం మొక్కలు నాటాలని సూచించారు.

అలాగే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల ఓపికగా, మర్యాదగా ప్రవర్తించి వారిలో ధైర్యం నింపాలన్నారు. పోలీసులంటే ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన




కల్పించాలని తెలిపారు. అలాగే మండలంలో అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడంతోపాటు వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారిపై అవసరమైతే షీట్లు ఓపెన్ చేయాలన్నారు.

నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. మండలంలో నేరాలను తగ్గించే విధంగా తీసుకుంటున్న చర్యల పట్ల ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటస్వామి, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జిల్లా కలెక్టర్ గారు కమిషనర్ గారు గడ్డి మందు,యూ జి డి. మాన్యువల్ కవర్స్, చెత్త ఆటోలు,వీధి దీపాలు,బురద ఉన్న దగ్గర చిప్స్ మరియు వెట్ మిక్స్ చేయాలని.బి ఆర్ఎస్ రాజేందర్ గౌడ్.యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి....



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. . వికారాబాద్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో గడ్డి మందు కూడా కూడా మున్సిపల్ సిబ్బంది ఇవ్వడం లేదు తద్వారా ప్రజలు విషపురుగుల నుంచి భయాందోళనలకు గురవుతున్నారని,ప్రజలు నివసిస్తున్న ఇండ్ల మధ్యలో ఉన్న ఓపెన్ ప్లాట్ల లో పెరిగిన పిచ్చి గడ్డిని మున్సిపల్ సిబ్బంది క్లీన్ చేయాలని లేదు అంటే ఓపెన్ ప్లాట్లు ఓనర్లకు నోటీసులు పంపించి వారితోనైనా ఓపెన్ ప్లాట్లను క్లీన్ చేపియవలిసిన బాధ్యత మున్సిపల్ అధికారుల ది అని చెప్పి చెప్పడం జరిగింది.యూ జి డి మ్యానువల్ కవర్స్ కూడా మరమ్మతులు చేయాలని పరిస్థితి వికారాబాద్ లోపల ఉన్నది అని చెత్త ఆటోలను కూడా పంపించలేని పరిస్థితి వికారాబాద్లో ఉన్నదని అదే విధంగా స్ట్రీట్ లైట్లు కూడా పెట్టలేని పరిస్థితి వికారాబాద్లో ఉన్నది అని బురదను గుంతలను మరమ్మతు మరమ్మత్తులు చేయడానికి వెట్ మిక్స్ చిప్స్ ని కూడా పంపించలేని పరిస్థితి వికారాబాద్ లో ఉన్నది అనిచెప్పి మీడియాకు చెప్పడం జరిగింది. కాబట్టి వెంటనే కలెక్టర్ గారు కమిషనర్ గారు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఈ సమస్యలను ఎమర్జెన్సీ సమస్యలుగా గుర్తించి ప్రజలకు ఇబ్బంది కాకుండా వెంటనే పరిష్కారం చూపాలని మీడియా ద్వారా స్పందించాలని డిమాండ్ చేశారు..

## ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి..

### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

### - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్, నగరంలో భారీ ర్యాలీ

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలను విడుదల చేయకపోతే విద్యార్థులు చదువుకునేది ఎలా అని, ప్రజాపాలన వచ్చిన విద్యారంగంలో మార్పు ఏం లేదని, రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో 'హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ ర్యాలీగా కలెక్టరేట్ చేరుకుని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.




ఇక్కడ మణికంఠ రెడ్డి మాట్లాడుతూ, ఫీజు రీయాంబర్స్మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని, ప్రభుత్వం మారినా పాలన మాత్రం అలానే ఉందని, విద్యార్థులపై వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిర్వదిక బంద్ నిర్వహించినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనలేకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ 19 నెలల పాలనలో విద్యార్థులకు ఒరిగిందే ఏమీ లేదని, ప్రజా పాలనలో విద్యార్థుల సమస్యలు పేరుకుపోయాయని సంక్షేమ గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అవుతున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విద్యార్థులను పరామర్శించడం లేదని, చదువుకోవాల్సిన విద్యార్థులు రోడ్డెక్కి ఉద్యమించే పరిస్థితి తెలంగాణలో వచ్చిందని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి కేటాయించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని డిమాండ్ చేశారు.

అలాగే కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కేంద్రంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, దీని ద్వారా ఉన్నత విద్య విద్యార్థులకు మరింత అందుబాటులో వస్తే యూనివర్సిటీ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారా వెంకటేష్, మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, కనకం సాగర్, లద్దునూరి విష్ణు, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, బొల్లి సాయికృష్ణ, బోయిన విష్ణు, శ్రావణ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలి..

### - పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య సిబ్బందిని ఆదేశించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు, ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ లోపు



మండలం పరిధిలోని టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి పూర్తిస్థాయిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహణ చేయాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా ఎన్సీడీ సర్వే ద్వారా గుర్తించిన షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్గా ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# : విద్యార్థులకు వినికిడి పరికరాలను అందజేసిన డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : వినికిడి లోపం గల పది మంది విద్యార్థులకు వినికిడి పరికరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి గురువారం అందజేశారు చేశారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల పది మంది విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అలీమ్ కో ట్రస్ట్‌నందు వినికిడి పరీక్షలు నిర్వహించారు. కాగా లీమ్ కో ట్రస్ట్‌వినికిడి పరికరాలను పంపగా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

– వైద్యులు సమయ పాలన పాటించాలి.. : డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి

వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి అన్నారు. ఆర్‌బీఎస్కే వైద్యాధికారులు, సిబ్బందితో గురువారం డీఎంహెచ్‌వో చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. వైద్యులు మీ టూర్ షెడ్యూల్డ్ ప్రకారం అంగన్ వాడీ, పాఠశాలలకు వెళ్లే తేదీలను నెల రోజుల ముందు వారికి తెలియచేయాలని సూచించారు. పాఠశాల సందర్శనంలో భాగంగా ఉదయం సీజనల్‌లో వచ్చే వ్యాధులు, నివారణ, జాగ్రత్తలు అవగాహన కల్పించి, సాయంత్రం వరకు ఉండి హాజరును నమోదు చేయాలన్నారు..

పాఠశాలలోని వంటగదిని పరిశీలించి, వంటగదిలో పనిచేసే సిబ్బంది పరిశుభ్రత పాటించే విధంగా సూచనలు ఇవ్వాలన్నారు. వంటగది సమీపంలో మునగ చెట్టు, కరివేపాకు చెట్టును పెంచి వాటి ఆకులను వండే కూరలలో వేయాలని, దాని వల్ల పిల్లలలో విటమిన్–ఏ అందుతుందని వంట వండే వారికి తెలియచేయాలన్నారు. ఆర్‌బీఎస్కే ప్రోగ్రాం అధికారి డా. బీ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



## మడిపల్లి గోపాల్‌రావు

సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్టబద్ధత ఏమిటని, వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, భవిష్యత్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారితో బోనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ మీదుగా తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. తాసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులా, ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్‌కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు, వితంతువులకి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి, పొలాలు, ట్రాక్టర్లు, కార్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ.. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. మంజూరైన వారిలో అర్హత లేకపోతే విచారణ చేసి తొలగిస్తామన్నారు. తాసీల్దార్ హామీతో ధర్నాను ముగించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి సురేశ్, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు పాపినేని రామ నరసయ్య, సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తుళ్లూరు రమేశ్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుద్దూరి ఉమ, నల్లమోతు వాణి, నోముల వెంకట నరసమ్మ, పసుపులేటి నరేశ్, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, దొండపాడు సత్యనారాయణ, బండి శ్రీనివాసరావు, గుమ్మ ముత్తారావు, గుగులోతు నరేశ్, కోట నాగరాజు, మర్రి తిరుపతిరావు, కొమ్ము కమలమ్మ, యేసుపోగు బాబు, వివిధ గ్రామాల నుంచి ప్రధానంగా తూటికుంట్ల గ్రామం నుంచి పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో రెగ్యూలర్ ప్రొఫెసర్లను నియమించాలని ఆందోళన




సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : పాలేరు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో రెగ్యూలర్ ప్రొఫెసర్లను తక్షణం నియమించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం కాలేజీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా నాయకులు స్టాలిన్, శ్రీను మాట్లాడుతూ.. ద్యార్థి ఉద్యమలు ద్వారా సాధించిన ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజికి మూడేళ్లవుతున్నా ఎలాంటి వసతులు, పక్కా భవనాలు నిర్మించలేదన్నారు. ఫ్యాకల్టీ సైతం తాత్కాలిక పద్ధతిలోనే విద్యాబోధన చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించాలని, తాత్కా లిక ఇంజినీరింగ్ కాలేజీ భవనాన్ని పూరిస్థాయి వసతులున్న భవనంగా తీర్చిదిద్దాలన్నారు.

పాలేరు జేఎన్‌టీయూకు సరైన భవనాలు నిర్మాణం చేయకుండానే ఐటీడీఏకు చెందిన బిల్డింగ్ భవనంలోనే హాస్టల్, కాలేజీ తరగతుల నిర్వహిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. ముఖ్యంగా విద్యార్థినులకు హాస్టల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీ ఒకచోట, హాస్టల్ మరోకచోట ఉండడంతో సరైన రక్షణ లేక భయం భయంగా కాలేజీకి వెళ్తున్న పరిస్థితి ఉందన్నారు. జేఎన్‌టీయూ పాలక మండలి నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. కావునా తక్షణమే ప్రభుత్వం, జిల్లా మంత్రులు స్పందించి కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అలేఖ్య, అఖిల, స్పందన, కావ్య, అలేఖ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడాలి




సత్యమేవ జయతే – ఖమ్మం

ఖమ్మం : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ కార్యకర్తలు, నాయకులు ముందుండి పోరాడాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. గురువారం బోనకల్లు మండలంలోని రాపల్లె గ్రామంలో ఏనుగు రామకృష్ణ అధ్యక్షతన పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో గ్రామాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు అధికారులు సైతం పర్యటించి హడావుడి చేస్తారన్నారు. ఇదే సమయంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సీపీఐ శ్రేణులు కృషి చేయాలన్నారు. దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని సమస్యలను, ఆర్థికేతర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలన్నారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇతర ప్రజా సమస్యలు, నూతనంగా దరఖాస్తు పెట్టుకునే వారికి అండగా నిలిచి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి సమస్యలను స్పష్టంగా తెలుసుకుని అధికారులకు వివరించే ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు పార్టీ నుండి చేయాల్సిన సహాయంలో వెనకడుగు వేయొద్దని పేర్కొన్నారు.

– రైతాంగం పరిష్కరించాలి : జమ్ముల జితేందర్ రెడ్డి

పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. విత్తనాలు, యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. రాపల్లి, బ్రాహ్మణపల్లి, పాలడుగు గ్రామాలకు వచ్చే వైరా రిజర్వాయర్‌కు సంబంధించిన 26, 28 కాల్వలకు సకాలంలో నీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, ఏనుగు గాంధీ, ఎంఏ రహీం, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకన పవన్, మరీదు ఈశ్వరమ్మ, పారుపల్లి నరసింహారావు, ఏలూరు రమేశ్, మడుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర కృష్ణయ్య, వయంగల పెద్ద రమేశ్, ఏలూరి పూర్ణచందర్‌రావు, ఏనుగు రవి, బొమ్మినేని కొండలరావు, కొంగర భాస్కర్ రావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి ఆనందరావు, గుంపుల జయరాజ్ పాల్గొన్నారు.

## భూభారతిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి: బాన్సువాడ సబ్ కలెక్టర్



సత్యమేవ జయతే – బాన్సువాడ బాన్సువాడ : భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కామారెడ్డి జిల్లా సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. బిచ్కుందలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారునికి నోటీసు జారీ చేసిన తర్వాత విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారునికి సంబంధించిన పాత పహాని, కాసర పహానీతోపాటు లింక్ డాక్యుమెంట్ జిరాక్సలను తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతి నిబంధనలపై అధికారులు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలకు తావులేకుండా సమస్యలు పరిష్కారమవు తాయని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

– కుక్కల బెడదను నివారించాలి

గ్రామానికి చెందిన పిట్ల సాయి కుమార్, అనిల్ స్వచ్ఛంద సంస్థ యువకులు బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటిని నివారించాలని వినతిపత్రం అందజేశారు. సుముఖంగా స్పందించిన సబ్ కలెక్టర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, కార్యాలయ సిబ్బంది కుశాల్, రాజగౌడ్, రాజు, మహేందర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన పురుగుమందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం..

### - కోటగిరి ఏవో రాజు



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : పురుగు మందుల ఎరువులు దుకాణాల దారులు రైతులకు కాలం చెల్లిన మందులు విక్రయిస్తే ఆ దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని కోటగిరి మండల వ్యవసాయ అధికారి టీ రాజు హెచ్చరించారు. కోటగిరి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై సునీల్ తో కలిసి పలు పురుగు మందులు, ఎరువుల దుకాణాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పురుగు మందులు, విత్తనాలు అందించాలని సూచించారు. మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజుతో పాటు కోటగిరి ఎస్సై సునీల్ ఉన్నారు.

## పూనెం లింగన్న ఆశయాల సాధనకై పోరాడుదాం..



సత్యమేవ జయతే – ఎల్లందు ఎల్లందు : సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,అజ్ఞాత దళ నేత అమరుడు కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయాలు సాధనకై పోరాడాలని సిపిఐ(ఎమ్–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి పిలుపునిచ్చారు.

గురువారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం కొరకు ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ లింగన్న అమరుడయ్యారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సాధన కొరకు వాటి పట్టాల కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించారని అన్నారు. లింగన్న ఆశయ సాధన కొరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రైబల్ ఫారం(ఏఐటిఎఫ్) జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్ సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు, పిడబ్ల్యూ జిల్లా నాయకురాలు మోకాళ్ళ సుగుణ, ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు రామిశెట్టి నరసింహారావు, డి.నూనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం..

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో మొత్తం 26 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,56,453 క్యూసెక్కుల వరద వస్తుంగా, 2,96,522 క్యూసెక్కులు బయటకు వెళ్తున్నది. స్పిల్‌వే గేట్ల ద్వారా 2,78,520 క్యూసెక్కులు వెళ్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అందుగులు కాగా, ప్రస్తుతం 585.40 అడుగుల వద్ద ఉన్నది. మొత్తం నీటి నిల్వ 312.04 టీఎంసీలకుగాను 298.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

కాగా, సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. దీంతో అధికారుల ప్రాజెక్టు పది గేట్లను మూడు మీటర్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు 2,51,259 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175.00 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 171.028 అడుగులు. జలాశయం గరిష్ఠ నీటి నిలువ సామర్థ్యం 45.77 టీఎంసీలకుగాను 42.160 టీఎంసీలు ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకేజీ ద్వారా 400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

సత్యమేవ జయతే



## ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి : మద్దెల ఎల్లేష్



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : నగరంలో అన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని హనుమకొండ జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ కోరారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాజీపేట మండల తసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ బావ్ సింగ్ కు వినతి పత్రం అంద జేశారు. అనంతరం మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట శివారులోని 579 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో 39 ఎకరాలు భూ కబ్జా జరుగుతుందన్నారు.

అన్యాక్రాంత మవుతున్న భూమిని కాపాడి గూడు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు కబ్జా అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడ కుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ జిల్లా సిపిఐ కార్య వర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, కాజిపేట్ మండల సమితి కార్యవర్గ సభ్యులు రాసమల్ల కుమార్, రైఫిల్ పూర్ణచందర్, ధర్మశాల మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, వల్లపు సారయ్య, సాయి పేట కొమురయ్య,రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనలో వార్డెన్, సూపర్‌వైజర్ సస్పెన్షన్



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జిల్లాలోని ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనపై జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సీరియస్ అయ్యారు. సమస్యలపై నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్‌వైజర్ నవీన్‌ను సస్పెన్షన్ 9 చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ , గార్డెన్ హౌజ్ మాస్టర్‌లకు మెమోలు జారీ చేశారు.

పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను విన్నవించేందుకు సుమార్ ఏడు కిలోమీటర్లు జాతీయ రహదారిపై నడుచుకుంటూ కలెక్టరేట్‌కు బయలు దేరారు. వారిని పోలీసులు, అధికారులు అడ్డగించినా కాని పాదయాత్రను నిర్వహించారు. చివరకు పోలీసుల సూచనతో డీసీఎంలో ఎక్కిన విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు.

సీఐతోపాటు తాసీల్దార్లు ప్రభాకర్, జ్యోషి విద్యార్థుల సమస్యలను విన్నారు. 5 తరగతి నుంచి ఇంటర్ వరకు 635 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నామని , పాఠశాలలో విద్యార్థుల కనీస వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు లేక ఇక్కట్లు పడుతున్నామని కన్నీరు పెట్టుకున్నారు.

బిల్డింగ్ యజమాని ధర్మారెడ్డి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులను కల్పించకుండా నిత్యం పాఠశాలలో ఉంటూ విద్యార్థులను ఇష్టమొచ్చిన్నట్లుగా కొడుతున్నాడని, ఫిర్యాదు చేశారు. సీఐ రవిబాబు మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మీ సమస్యలు త్వరలో పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ ముందుగా డిప్యూటీ వార్డెన్ , సూపర్‌వైజర్‌లను సస్పెన్షన్ చేస్తూ మరో ఇద్దరికి మెమోలు జారీ చేశారు.

## జాతీయస్థాయిలో బేగంపేట హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ




సత్యమేవ జయతే - సిద్దిపేట సిద్దిపేట : సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని బేగంపేట జెడ్పీ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్తీక, హర్షవర్ధన్, చైతన్యలు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మార్గదర్శనంలో రూపొందించిన వినూత్న ఆవిష్కరణ “స్మార్ట్ వాకింగ్ స్టిక్” ఏఐసీటీఈ స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ -2025లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణం.

ఈ సందర్భంగా విద్యార్థులు ఇటీవల న్యూఢిల్లీలో గల గల్గొటియాస్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అసిస్టెంట్ డైరెక్టర్ అభయ్ జేర్, ఇన్నోవేషన్ డైరెక్టర్ ఎలెన్ గోవన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని ప్రతిభను, సృజనాత్మకతను దేశవ్యాప్తంగా గుర్తించినదానికి ఈ గౌరవమే నిదర్శనం. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజి రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీ యాదగిరి, స్వామి తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు

## ముల్కనూరు సహకార సంఘం సేవలు భేష్

### - కలెక్టర్ స్నేహ శబరీష్

సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : సహకార రంగంలో ముల్కనూరు చేస్తున్న సేవలు భేష్ అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కితాబిచ్చారు. గురువారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం, ముల్కనూరు మహిళా సహకార డెయిరీలను సందర్శించారు. డెయిరీ ప్రారంభం, పాల సేకరణ, పాల ఉత్పత్తులు తదితర కార్యకలాపాలను గురించి జీఎం మారుపాటి భాస్కర్ రెడ్డి వివరించారు. డెయిరీ నిర్వహణపై పవర్ ప్రజంటేషన్ ను తిలకించారు. అక్కడి నుండి భీమదేవరపల్లి మండల కేంద్రంలోని పాల సేకరణ కేంద్రాన్ని సందర్శించారు.

పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు తదితర వాటిని గురించి మహిళలు వివరించారు. అనంతరం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సూపర్ బజార్, విత్తన శుద్ధి కర్మాగారం, పెట్రోల్ పంపు తదితర వాటిని సందర్శించారు.

ముల్కనూరు సహకార సంఘం రైతులకు ఇస్తున్న రుణాలు, రికవరీ, సంక్షేమ పథకాలను గూర్చి జీఎం రాంరెడ్డి, సిబ్బంది వెంకటేశ్వర్ రావు వివరించారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ తిలకించారు.



సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఆమెతో పాటు డిఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్ర మంత్రులు స్పందించాలి




సత్యమేవ జయతే - అచ్చంపేట్ అచ్చంపేట్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై తీసుకువచ్చిన అర్డినెన్స్‌ను కేంద్రానికి పంపిందని తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్డినెన్స్ ఆమోదానికి మోదీ నాయకత్వంలోని కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో ఇద్దరు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేసేందుకు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో రిజర్వేషన్ పెంచుకునే అవకాశం మోదీ ప్రభుత్వం కల్పించినప్పుడు తెలంగాణలో ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలను మోదీ ఎందుకు అభ్యంతరం చెప్పడం లేదని ప్రశ్నించారు. పహల్గాం దాడి అనంతరం పాకిస్తాన్‌పై చేసిన దాడిని అర్ధాంతరంగా ఎందుకు నిలిపివేశారని అన్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ప్రభుత్వము నేరుగా సబ్సిడీ రూపంలో రైతులకు అందించే విషయంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ ,రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు, ఎం ధర్మానాయక్, జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, నాగరాజు, మండల కార్యదర్శి సైదులు, సయ్యద్, నిర్మల రాములు, శివకుమార్, బక్కయ్య ,వెంకటయ్య, ఆంజనేయ, రవి, తదితరులు ఉన్నారు.

## పీహెచ్‌సీలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆకస్మిక తనిఖీ



సత్యమేవ జయతే - సిద్దిపేట సిద్దిపేట : సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగుల హాజరు రిజిస్టరు, ఓపీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ మొదలైనవి పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, మందుల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహారాజు, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాయపోల్ మండలం రామారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకున్న ప్రతీ ఒక్కరికి డబ్బులు మంజూరు అవుతాయని ఇండ్లు లేని నిరుపేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

తనిఖీలో భాగంగా కొంతమంది లబ్ధిదారులు తమకు బిల్లులు రాలేదని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ను అడిగారు. అక్కడి నుంచే గరిమా అగర్వాల్ హౌసింగ్ పీడీతో మాట్లాడగా, సాంకేతిక కారణాల వలన రామారం గ్రామ పంచాయతీకి సంబంధించిన రెండు బిల్లులు నిలిచిపోయాయని త్వరలోనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీఓ శ్రీనివాస్, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పథకాలు,పదవుల పంచాయితీ

**పథకాలు,పదవుల పంచాయితీ**

**- ప్రభుత్వ పథకాలు అందడంలేదని కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత వర్గాల మధ్య పోరు**

**- ఈ రోజు మాడ్గులలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండగానే.. ఇందిరమ్మ ఇండ్ల కోసం బాహాబాహి**

**- పార్టీ పదవుల్లోనూ కొత్త, పాతల మధ్య సోషల్ మీడియా వేదికగా కొట్లాట**

**- ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన వైనం**

సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : ప్రభుత్వ పథకాలు అందడంలేదని జిల్లా కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య పంచాయితీ ప్రారంభమైంది. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత వర్గాల మధ్య పంచాయితీ షురూ అయింది.

ముఖ్యంగా జిల్లాలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న నాయకులు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకుల మధ్య ఈ ప్రచ్ఛన్న పోరు జరుగుతున్నది. మాడ్గుల మండలంలో బుధవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఓవైపు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండగానే.. మరోవైపు కొత్తగా పార్టీలో చేరిన కొండల్‌రెడ్డి వర్గానికి చెందిన మిద్దె రాములు, పాత కాంగ్రెస్‌కు చెందిన రాంరెడ్డి వర్గానికి చెందిన రాములు మధ్య ఇందిరమ్మ ఇండ్ల కోసం పంచాయితీ జరిగింది.

ఈ పంచాయితీ జరుగుతుండగానే ఎమ్మెల్యే మరో కార్యక్రమం ఉందని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

తమ వర్గానికి ఇళ్లు రాకుండా పాత కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారని, మాడ్గులకు 40 ఇండ్లు వస్తే పాత వర్గం వారికే వచ్చాయని, తాము కొండల్‌రెడ్డి వర్గంలో ఉండటం వలన తమకు ఇండ్లు రాలేదని మిద్దె రాములు ఆరోపించారు. దీంతో ఈ రెండు వర్గాల మధ్య పంచాయితీ తీవ్రతరమైంది. ఒకనొక దశలో బాహాబాహికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. అక్కడే ఉన్న పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చామని, తామిచ్చిన పేర్లను లిస్టులో రాకుండా చేయడం సమంజసం కాదని మాజీ ఉపసర్పంచ్ రాములు వాపోతున్నారు. కొత్త, పాత తేడా లేకుండా అందరికీ అందేలా చూడాలని కోరుతున్నారు.

- పార్టీ పదవుల్లోనూ కొత్త, పాతల పంచాయితీ

జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను కొత్తవారిని నియమించాలని అ ధిష్టానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జిల్లా లో పార్టీ పదవుల కోసం కొత్త, పాత నాయకుల మధ్య పంచాయితీ ప్రారంభమైంది. అధ్యక్ష పదవులు దక్కించుకోవడం కోసం పార్టీ నాయకుల మధ్య పోటీ తీవ్రమైంది. బీఆర్‌ఎస్ పార్టీని కాదని, కాంగ్రెస్‌లో చేరినవారికి చేరికలకు ముందు పలు హామీలిచ్చారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో స్థానం కల్పిస్తామని చేర్చుకున్నారు.

కాని, పార్టీలో చేరిన తర్వాత తమ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని.. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు అడిగినా ఎవరూ చెవిన పెట్టడం లేదని వాపోతున్నారు. కొత్త, పాత పంచాయితీల మధ్యనే పార్టీ అధ్యక్ష పదవుల నియామకం వాయిదా పడింది. జిల్లా పరిధిలో అత్యధికంగా ఉన్న మున్సిపాలిటీలు, రూరల్ మండలాల అధ్యక్ష పదవులతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులు కూడా భర్తీ చేయడం ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. దీంతో పదవుల భర్తీ చేపడితే గ్రూపులు మరింత పెరిగే అవకాశమున్నందున ఎప్పటికప్పుడు పదవుల ఎంపికను వాయిదా వేస్తూ వస్తున్నారు.

- సోషల్ మీడియా వేదికగా..

జిల్లాలోని గ్రామీణ మండలాలతో పాటు మున్సిపాలిటీల్లో కూడా కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాతల మధ్య వర్గపోరు తీవ్రస్థాయికి చేరుకుంటున్నది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం ఇవ్వడంలేదని, ప్రభుత్వ పథకాలు కూడా అందడంలేదని వాపోతున్నారు. చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినవారు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. దీంతో నియోజకవర్గ పూర్తిస్థాయి



అధికారాలను ఎమ్మెల్యేలే తీసుకున్నారు.

దీంతో తమతో పాటు పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారని, తాము ఎంతోకాలంగా పార్టీలో ఉన్న తమకు మాత్రం రావడంలేదని సోషల్ మీడియా వేదికగా పాత కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా తాము పార్టీ కోసం కష్టపడి పనిచేశామని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమకు న్యాయం జరుగడంలేదని వాపోతున్నారు. గ్రామీణ మండలాల్లో సైతం కొత్త, పాత వర్గాల మధ్య పంచాయితీ కొనసాగుతూనే ఉన్నది. ఎన్నికలకు ముందు.. ఎన్నికల తర్వాత వివిధ పార్టీల్లో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్దఎత్తున వలసలు వచ్చారు కాని, కాంగ్రెస్‌లో చేరిన వారిని ఎవరూ పట్టించుకోవటం లేదని పలువురు వాపోతున్నారు.

- ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన పదవుల పందేరం

జిల్లాలో ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గెలుపొందారు. బీఆర్‌ఎస్ నుంచి మహేశ్వరం, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఎన్నికల తర్వాత చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో పార్టీ పదవులను ఆయా ఎమ్మెల్యేలు నియమించనున్నారు.

- మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు ఆయా మండలాలు, మున్సిపాలిటీల అధ్యక్షులను నియమిస్తారు. కాని, ఈ నియోజకవర్గాల్లో పాతవారికి పదవులు దక్కుతాయా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు తమ వెంట పార్టీలోకి వచ్చిన వారికి ఇచ్చే అవకాశాలున్నాయని, పాతవారు భావిస్తున్నారు. దీంతో మండలాలతోపాటు మున్సిపాలిటీల్లో భూ తగాదాలు బయటపడే అవకాశాలున్నాయి.

## సమ్మర్‌లో హాలీ డే ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా?

# వీసా లేకుండానే ఈ దేశాలు చుట్టేయండి

సమ్మర్ హాలీ డేస్ అనగానే చాలామంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా హాలీ డే ట్రిప్ వేస్తుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు.

కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్లొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

**మాల్దీవులు**

సమ్మర్ హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.

**బ్యాంకాక్ ( థాయిలాండ్ )**

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రిబి, ఫుకెట్, ఫిఫి దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

**ఇండోనేసియా**

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.

**కాంబోడియా**

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ– వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

**శ్రీలంక**

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

**నేపాల్**

హిమాలయాలలో ఉన్న నేపాల్ ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి లేక్ టేబుల్ ల్యాండ్ పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ దేశానికి వెళ్లాలంటే పాస్‌పోర్టు కూడా అవసరం లేదు. ఏదైనా గుర్తింపు పత్రం చూపిస్తే సరిపోతుంది. భారతీయులకు ఎలాంటి షరతులు విధించరు.

**భూటాన్**

ఈ దేశం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంది. కలుషితం కాని ప్రకృతి సౌందర్యాన్ని ఇక్కడ చూడవచ్చు. ఇక్కడి కట్టు, బొట్టు అన్నీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. గడువు కూడా లేదు.

**మారిషస్**



వాటర్‌ఫాల్స్, దట్టమైన అడవులు, బ్ల్యూ బే మెరీనా పార్క్, పీటర్ బోత్ కొండలు, నేచర్ పార్క్ చూడదగిన ప్రదేశాలు. ఈ దేశంలో వీసా లేకుండా 90 రోజులు ఉండవచ్చు.

**వియత్నాం**

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

ఇవే కాదు ఇంకా చాలా దేశాలు వీసాలు లేకుండా భారతీయులను తమ దేశానికి ఆహ్వానిస్తున్నాయి. ఆయా దేశాలకు వెళ్లిన తర్వాత వీసాలు పొందే ఛాన్స్ ఇస్తున్నాయి. ఆ జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి.. ఎంత మోతాదులో తినాలి?





వేసవి యాత్రలకు వెళ్తుంటాం. శుభకార్యాలకూ హాజరవుతుంటాం. అక్కడ కొత్తకొత్త రుచులు ప్రయత్నిస్తాం. ఇది ఎంతవరకు మంచిది? ఇలాంటి సందర్భాల్లో తీసుకోవాల్సిన ఆహారం ఏమిటి? ఎంత మోతాదులో తినాలి? ఓ పాఠకురాలుమనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శు భకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.

## ఇవి మిమ్మల్ని ఆశ్చర్యపరిచే 5 ప్రదేశాలు..

# ఇండియాలో తప్పక చూడాల్సినవి..!

దేశంలో ఎన్నో పర్యాటక ప్రదేశాలున్నా కొన్ని మాత్రమే చాలా ప్రత్యేకమైనవి ఉంటాయి. అవి స్థానిక, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఉంటూ నిత్యం ఎంతో మంది పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటివి వాటిని ఎవరైనా చూసి తీరాల్సిందే. కనీసం ఒక్కసారైనా ఆయా ప్రదేశాలను సందర్శించడం ద్వారా మీరు అరుదైన అనుభూతికి లోనవుతారు. ఇలాంటి ప్రదేశాలు కూడా మన దేశంలో ఉన్నాయా అనే ఆశ్చర్యంలో మునిగితేలుతారు. అలాంటి ప్రదేశాలనే మనం ఇక్కడ తెలుసుకుందాం.రన్ ఆఫ్ కచ్..గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఉండే రన్ ఆఫ్ కచ్ ఉప్పుతో నిండిన చిత్తడి ఎడారి ప్రాంతం. ఇది భారత్, పాకిస్థాన్ దేశాల్లో సుమారు 30 వేల చదరపు కిలోమీటర్ల మేరా విస్తరించింది. దీంతో ఈ రన్ ఆఫ్ కచ్ అనే ప్రాంతానికి వచ్చి చూస్తే మొత్తం తెల్లగా కనిపిస్తుంది.









కనుచూపు మేరలో మీకు భూమి అనేదే కనపడదు. దీంతో అక్కడ మీరు విహరిస్తే కొత్త ప్రపంచంలో ఉన్నామా అనే ఫీలింగ్ కలుగుతుంది.

**సుందర్బన్స్ ఫారెస్ట్..**

సుందర్బన్స్ ఫారెస్ట్..పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌ల నడుమ ఉన్న సుందర్బన్స్ ఫారెస్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులకు నిలయం. ఇది యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌గానూ గుర్తింపు పొందడంతో తప్పక చూడాల్సిందేనని చెప్పొచ్చు. ఈ మడ అడవులకు పడవలో వెళ్లి తీరాలే కానీ అత్యద్భుతమైన ప్రకృతి దృశ్యాలను చూడొచ్చు. అలాగే ఇక్కడ అనేక బెంగాల్ పులులు, మొసళ్లను కూడా చూడొచ్చు.

**జంస్కార్ వ్యాలీ..**

జంస్కార్ వ్యాలీ..లద్ధాఖ్ ప్రాంతంలోని జంస్కార్ వ్యాలీ మరో అద్భుతమైన ప్రదేశం. ఇది కార్గిల్‌కు సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి వెళ్లే పర్యాటకుల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీంతో ఇది లద్ధాఖ్ ప్రాంతంలో దాగిన రత్నం అని చెప్పుకోవచ్చు. అక్కడ ఉండే హిమాలయాలు మంచుతో నిండి ఉండటంతో అద్భుతమైన దృశ్యాలను అందిస్తుంది. అలాగే ఆ పర్వతాల చెంత ప్రవహించే నదీ జలాల అందాలు మిమ్మల్ని ఆనందంలో ముంచెత్తుతుంది.

**యానా కేవ్స్..**

యానా కేవ్స్..కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఉన్న సతత హరిత అడవుల్లోని యానా కేవ్స్ తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఒకటి. అక్కడ స్ఫటికాకారంలో ఉండే రెండు భారీ రాతి గుహలు చాలా ఎత్తుగా ఉంటాయి. ఇది యాత్రికులకు, ట్రెక్కర్లకు, ప్రకృతి ప్రేమికులకు గొప్ప పర్యాటక అనుభవం. ఈ గుహలకు చేరుకోవాలంటే సుమారు 16 కి.మీ ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. భైరవేశ్వరుడు, జగన్మోహిని శిఖరాలుగా పిలిచే ఈ రాతి గుహల వద్ద శివాలయం కూడా ఉంది. దీంతో ఇది అన్ని రకాల పర్యాటకులను తప్పక ఆకట్టుకుంటుంది.

**కాబో డీ రామా..**

కాబో డీ రామా..సౌత్ గోవాలోని తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఒకటి కాబో డీ రామా. ఇదొక చారిత్రక ప్రదేశం. ఈ ప్రదేశం అరేబియా సముద్రం పక్కన ఉండే భారీ కోటతో పాటు అందమైన బీచ్‌లకు ప్రసిద్ధి చెందింది. చాలా మంది పర్యాటకులకు గోవాలో ఇదొక ప్రదేశం ఉందనే సంగతి కూడా తెలియదు. అలాగే తెలిసిన వారు దీన్ని చూడకుండా తిరిగిరారు. అక్కడికి వెళితే అసలైన బ్యూటీని చూడొచ్చు. ఈ కోట నుండి సూర్యాస్తమం వేళ అద్భుతమైన వీక్షణలను చూడొచ్చు. ఈ కోట సందర్శన మీకు ఎప్పటికీ మరచిపోలేని ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది. దీంతో గోవా పర్యటనలో దీన్ని తప్పక చూడాల్సిందే.

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల

కొండయ బృందంతో కలిసి నాటకాలు వేస్తున్న జాయప.. ఒకనాడు కాకతీయ ఆస్థాన నర్తకి నీలాంబ దగ్గర తేలాడు. ఆమె ఆధ్వర్యంలో జరిగే నాట్యోత్సవం కోసం రాచనగరులో అడుగుపెట్టాడు. తమ రాజ్యంపై దాడిచేసి.. తనతండ్రిని ఓడించిన గణపతి దేవుణ్ని తొలిసారి చూడబోతున్నాడు. దాంతో చాలా ఉద్వేగంగా ఉన్నాడు ఆ ద్వీప రాకుమారుడు.

గణపతిదేవుని ప్రవేశంతో భట్రాజులు బృందగానం ప్రారంభించారు

"ఓం శ్రీ శ్రీ నమఃశివాయ.. నమఃరుద్రాయ
సకల గుణాలంకార.. పరనారీదూర
అనుమకొండ పురేశ్వరా సోమలదేవీ నిజేశ్వరా
దోర్బలభీమా రణరంగ రామా
వితరణకర్ణా శౌర్య సౌవర్ణా
పరహితాంజనేయా శౌచగాంగేయా
సత్యరత్నాకరా దుష్ట జనభీకరా
స్వామిద్రోహరగండ శ్రీశ్రీ కాకతి
వంశాబ్ధి కులచంద్రమా
శ్రీశ్రీశ్రీ రాయగజకేసరి బిరుదాంకి
శ్రీశ్రీశ్రీ గణపతిదేవ మహారాజులుంగారు
వేం చేయుచున్నారోహో! వేం చేయుచున్నారోహో..
వేం చేయుచున్నారోహో! వేం చేయుచున్నారోహో.."

భట్రాజుల స్తోత్రపాఠాలకుతోడు రుంజలు, బూరలు,

తప్పెట్ల సంగీతహోరు ఆ ప్రాంగణమంతా ప్రతిధ్వనిస్తుండగా, అందరూ విభ్రాంతిగా రెప్పవెయ్యకుండా చూస్తుండగా.. మహా మండలేశ్వరుడు, కాకతీయచక్రవర్తి శ్రీశ్రీశ్రీ గణపతిదేవుడు హుందాగా నడచివచ్చి, తన సింహాసనం వద్ద నిలబడ్డాడు. వెంటవచ్చిన లెంకలు వెనక్కి వెళ్లారు. ఆ హోరు తగ్గాక ఆయన చేతులు జోడించి సభకు నమస్కరించాడు. అప్పుడు ఆయన వంక చూడటం అందరికీ ఎంతో ఉత్తేజంగా, కన్నుల పండువగా ఉంది. తిరుచూర్ణపు అంచున్న వెండిరంగు పట్టుపంచె కట్టి.. పైన బంగారు, ఎరుపు కలనేత కంచుకం ధరించి, వజ్ర వైడూర్యాలు పొదిగిన హారం, పొడుగైన ముత్యాలదండ ఎదపై కదలాడుతుండగా.. నడుముకు ఉత్తరీయం చుట్టి, దానిలో వజ్రాలపిడిగల చురకత్తి దోపాడు. ముఖాన విభూతిరేఖలపై నిలువు ఎర్రెర్రని బొట్టు. తలపై బంగారు రంగు తలపాగా.. నిండైన కోరమీసం. స్థిరపడిన యవ్వనంతో తుళ్లిపడుతున్న ఉత్కృష్టరూపం. రాజ్యభారం ఏమాత్రం కష్టం అనిపించనట్లుగా విశాలమైన నవ్వు.. ఆరడుగుల ఆజానుబాహువై.. స్థితప్రజ్ఞునిలా గోచరిస్తున్నాడు. ఎవరినైనా తనవైపు తిప్పుకోగల బలమైన వ్యక్తిత్వం.. శారీరక దృఢత్వంతో కలగలిసిన మానసిక పటుత్వం.. ముఖంలో తేజరిల్లుతుండగా, అన్నివైపులా తల తిప్పుతూ అందరినీ మధురస్మితంతో పలకరిస్తున్నట్లు చూస్తున్నాడు. 'భలే ఉన్నాడే! తెలివైన పరాక్రమశీలి కావచ్చు.. నాకు నచ్చాడు!!'.. జాయప పెదాలు అస్పష్టంగా కదలాడాయి. గణపతిదేవుణ్ని చూస్తూ కనురెప్పలు కదలిక మరిచాయి. ప్రాంగణ ఉత్తరభాగంలో ఉన్నతవేదిక. దానిపై సమున్నతంగానున్న వజ్ర వైడూర్య ఖచిత బంగారు సింహాసనంపై ఆయన ఉపవిష్టుడయ్యేవరకూ.. ప్రాంగణంలోని పెద్దలంతా నిలబడి చేతులుజోడించి, వినయంగా వంగి ఉన్నారు. ఆయన కూర్చుని చిరునవ్వుతో సైగ చేశాక.. అందరూ కూర్చున్నారు.

ఇది రాచరికపు సంప్రదాయం.

అది సాయంకాల సాంస్కృతిక కార్యకలాపం కాబట్టి కనీసపు రాచమర్యాదలు నిర్వహించారు. అదే ఉదయపు చక్రవర్తుల ప్రధాన సభా సమావేశమైతే పూర్తిస్థాయి రాచరికపు పద్ధతులు ఉంటాయి. ఇవి శివరాత్రి పర్వదిన సంరంభాలు కాబట్టి చక్రవర్తి కొంచెం విశ్రాంతిగా కనిపిస్తున్నారు. ఆయన మంత్రులు, ప్రధానులు, నియోగాధిపతులు.. తదితర అధికారవర్గాలు సాధారణ దుస్తులలో వచ్చి, విశ్రాంతిగా కూర్చుని.. తీరుబడిగా అందరితో ముచ్చట్లు చెబుతున్నారు. నగరులో ఉన్నవారు, రాచకార్యాలులేని ముఖ్యులు, కుటుంబాలతో తరలివచ్చారు. సాధారణ ప్రేక్షకుల్లో ఎక్కువగా రాచనగరు ఉద్యోగులు, వారి కుటుంబాలు ఉన్నాయి. ప్రాంగణం ఎక్కువగా కవులు, సాహితీవేత్తలు, స్థపతులు, శిల్పాచార్యులు, విద్యాప్రకాశకులు, నాట్యాచార్యులు, గాయకులతో కళా సాహితీ సమరాంగణంలా భాసిస్తున్నది.

చక్రవర్తి పట్టమహిషితో హాజరుకావడం.. ప్రధాన సభా సమావేశాలతో పోల్చితే తక్కువమంది ఉండటంతో అందరికీ చక్రవర్తి దంపతులను దగ్గరగా చూడటం ఉత్తేజంగా ఉంది. చక్రవర్తి కూడా అందరితో పరిహాసయుక్తంగా, కళాభిజ్ఞతతో మాట్లాడుతుండటం ఆ సాయంవేళ మరింత శోభాయమానంగా ఉన్నది.అక్కడ కొంచెం హడావుడిగా ఉన్నది.. కార్యక్రమ నిర్వాహకుడైన గుండయామాత్యులు మాత్రమే. ఆయన సైగ చేయగా రూకలసంచులు ఉంచిన బంగారు తళియ పట్టుకున్న అడపంధారి.. సింహాసనం పక్కకు వచ్చి వినయంగా నిలబడింది. చక్రవర్తి చూశాడు. నవ్వి..

"ఊ.. గుండయామాత్యులు అన్నీ సిద్ధం చేసినట్లున్నారు. కాస్త విశ్రాంతిగా మీ ఆసనంలో ఆసీనులుకండి!" అన్నాడు హాస్యస్ఫోరకంగా.

"నీలాంబ కంటే ఆయనే నాట్యం చేసేలా ఉన్నాడు ప్రభూ.." అల్లరిగా అన్నాడొక మంత్రి పుంగవుడు.

చక్రవర్తితోపాటు ప్రాంగణమంతా నవ్వులతో పరిమళించింది. గుండయామాత్యుడు నగుమోము తెచ్చిపెట్టుకుని రాజాజ్ఞను గౌరవించినట్లు ఆసనంలో కూర్చుని తిరిగి లేచాడు.

"నిజానికి వారు నాట్యగురువులు. నిర్వహణాధికారం ఇచ్చి వారి నాట్యకౌశలాన్ని మనం కోల్పోయామేమో.." అన్నాడు చక్రవర్తి. మళ్లా మందిరమంతా చిరునవ్వులు. జాయప ఆలోచన తిరిగి అక్కలవైపు మళ్లింది. చూపు అంతఃపుర ప్రాంగణ ద్వారంపైనే ఉన్నది. అప్పుడే అంతఃపుర ద్వారాలు తెరచుకున్నాయి. పట్టపురాణి శ్రీమతి సోమలదేవి అంతఃపుర అధికార మర్యాదలతో, దాసదాసీ పరివారంతో మరోసారి మందిరంలోకి వచ్చింది. ఈసారి ఆమె చేతిలో జ్యేష్ఠపుత్రిక గణపాంబ.

ఉద్విగ్నంగా లేచి వచ్చిన అంతఃపుర స్త్రీలను రెప్పవెయ్యకుండా చూశాడు జాయప. అక్కలు కనిపిస్తే.. వాళ్లను బంధవిముక్తులను చెయ్యమని మోకాళ్లపై వంగి చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది. అక్కలు అక్కడ కనిపించలేదు.

పరివారం ఆసనాల వద్ద ఆగిపోగా, సోమలదేవి చక్రవర్తి వద్దకు వచ్చి పక్కనున్న ఉచితాసనంలో కూర్చున్నది. తండ్రిని చూసిన చిన్నారి గణపాంబ తండ్రి వైపు దూకుతున్నది. ఆయన మరింత పుత్రికోత్సాహంతో కూతుర్ని అందుకుని ఒడిలో అదుముకున్నాడు.

జాయప గణపతిదేవుణ్ని, సోమలదేవిని జంటగా చూసి చాలా ఆశ్చర్యపోయాడు. రాజు, రాణి అంటే తన తల్లిదండ్రుల వయసులో ఉంటారని అతని అవ్యక్త అభిప్రాయం. కానీ, కాకతీయ చక్రవర్తి, ఆయన పట్టమహిషి పూర్తిగా చిన్నవాళ్లు. చక్రవర్తి తన బాబాయి కంటే చిన్నవాడు. బహుశా నాగంభట్టు, త్రిపుర వయసు ఉండొచ్చు. సోమలదేవి తన అక్కలకంటే ఎక్కువే పెద్దది. పెద్దక్క నీలాంబ కంటే చిన్నది కావచ్చు. అప్పుడే మరో ఆలోచన కూడా జాయప బుర్రలో మెరిసింది. గణపతిదేవుడు తనకు బావ కాగల వయసు వాడే. ఇలాంటి చక్రవర్తి తన అక్కలను వివాహమాడితే?! అక్కలు కూడా మహారాజు కుమార్తెలే కదా!? తప్పేముంది!! పైగా గణపతిదేవుడు అందగాడు. సోమలదేవి అందవిహీనం కాదుగానీ, మరీ మగరాయుడు. తన అక్కలు అందాల రత్నాలు.. వజ్రాల మెరుపు తీగెలు. బావుంది బావుంది!! ఈ ఆలోచన మనసంతా తేనెలూరించింది.

వెనకనుంచి నీలాంబ అతని వీపుపై తట్టింది.

"ఏమిటి జాయపా.. నవ్వుకుంటున్నావ్?" అన్నది.

అప్పుడొచ్చాడు ఇహ లోకంలోకి. మరోసారి కళాకారులను అందరినీ హెచ్చరించింది నీలాంబ.

అక్కలు కనిపిస్తే..
వాళ్లను బంధవిముక్తులను
చెయ్యమని మోకాళ్లపై వంగి
చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది.

గుండయామాత్యుడు లేచి..

"శివరాత్రి పర్వదిన ఉత్సవాల్లో భాగంగా కాకతీయ ఆస్థాననర్తకి నీలాంబ



బృందం ఈరోజు ప్రదర్శించే నృత్య కార్యక్రమం 'ప్రహ్లాద విజయం' ప్రారంభించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా మహామండలేశ్వరులవారిని కోరుతున్నాను.." అన్నాడు చేతులు జోడించి వినయంగా.

ఆయన నవ్వుతూ..

"ఊ.. శుభం.. ప్రారంభించండి!" అన్నాడు.

అందరూ చప్పట్లు కొడుతుండగా.. నీలాంబ వయ్యారంగా కదిలి తాంబూలపళ్లెరంతో పరిచారిక వెంటరాగా, వెళ్లి చక్రవర్తి ముందు వినయంగా ఇంచుక ఒయ్యారంగా తాంబూలం తీసి ఆయన చేతికి ఇచ్చింది. పన్నీరుకోర పైకెత్తి ఆయన పైనా, సోమలదేవి పైనా పన్నీరు చిలుకరించింది. చిన్నారి గణపాంబపై మరింత చిలుకరించింది. ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. సంప్రదాయాన్ని గౌరవిస్తున్నట్లు ఇద్దరూ చిరునవ్వు నవ్వారు.

"నీలాంబా.. శివరాత్రి శుభాకాంక్షలు! రాజ్య ప్రజలంతా శివరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా జరుపుకొంటున్నారు. మరి రాచనగరులో మేము కూడా ఉత్సవాలు జరుపుకోవాలి కదా. మీ నాట్యమే మా ఉత్సవం.. ప్రారంభించండి!" అన్నాడు గణపతిదేవుడు.

ఆమె మరోమారు చక్రవర్తి దంపతులకు నమస్కరించి దిగి వస్తూ.. ఆమెవైపే చూస్తూ గుటకలు మింగుతున్న కవి గాయక సాహితీమూర్తులకు నమస్కరిస్తూ.. వారి ఆశీర్వాదాలు, కామప్రకంపనలు అందుకుంటూ.. నాట్యమండపానికి చేరింది. అనంతరం వాద్యఘటిక మోగింది. అప్పుడే సమయాన్ని తెలిపే ఝాముల ఘటిక కూడా సమాంతరంగా మోగింది. చక్రవర్తి తృప్తిగా తలపంకించాడు. నిర్దేశించిన సమయానికి కార్యకలాపం ప్రారంభమవడంతో గుండయామాత్యుడు, సోమలదేవి హాయిగా నిట్టూర్పు వదిలారు.రంగస్థలంపై మృదంగధ్వని.. దానితో నట్టువాంగ చిడుతలధ్వని కలిసి మనోహరంగా ప్రారంభం కావడంతో ప్రేక్షకులంతా రంగస్థలంపై దృష్టి నిలిపారు. లోపల రంగదేవతా పూజనం చేశారు నీలాంబ బృందం.

'శుక్లాంబర ధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే..
ఆంగికం భువనం యస్య వాచకం సర్వ వాఙ్మయం!
ఆహార్యం చంద్ర తారాది తం వందే సాత్వికం శివం!!'

రంగదేవతా పూజనం అయ్యాక తెర తొలగింది. మృదంగ దరువుతో రాగరంజితంగా ప్రారంభమైంది ప్రదర్శన. నీలాంబ గొప్పనర్తకి. తన కార్యకలాపాలన్నీ రాజనగరులో.. ముఖ్యంగా చక్రవర్తి సమక్షంలో ఉంటాయి. కాబట్టి అత్యుత్తమ స్థాయి కళాకారులనే ఆమె తన బృందంలోకి ఆహ్వానిస్తుంది. వారికి ప్రఖ్యాతులైన గురువులతో నిరంతరం నాట్యాభ్యాసం నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఆమె దాదాపు పది నాట్య ప్రదర్శన అంశాలను సిద్ధం చేసుకుని ఉన్నది. హఠాత్తుగా ఒక నటుడు అదృశ్యం కావడం కంగారుపెట్టినా.. అనుకోకుండా జాయప లభించడం ఆమె బృందానికి అదనపు బలం.. అదనపు ఆకర్షణ కూడా!

ప్రహ్లాదుడుగా జాయప! పూర్తి ఆహార్యంతో ఉన్న జాయప నిజమైన ప్రహ్లాదుడిలా కళ్లు తిప్పుకోలేనంత అద్భుతంగా గోచరించాడు నీలాంబకు, తోటి నర్తకీ బృందానికి. అతని ముఖంలో అక్కలు కనిపించలేదన్న విషాదవీచికలు.. కనిపించీ కనిపించని ఏదో అసంతృప్తి! తప్పక వస్తారేమోనన్న ఆశ కలిగిస్తున్న సన్నని వెలుగు.. కలగలిసిన సహజ చాతుర్యంతో అందరినీ తనవైపు తిప్పుకొంటున్నాడు జాయప.

నాటకం సనకసనందనాది మునుల విష్ణుమూర్తి ప్రార్థనతో ప్రారంభమై.. రెండవ అంకం తెర తొలగగానే ప్రవేశించాడు ప్రహ్లాదుడు.. జాయప!!

"నారాయణ మంత్రం..
శ్రీమన్నారాయణ భజనం"..

నాట్యమండపమంతా దిగ్భ్రమతో మూగబోయింది..

ప్రహ్లాదుడు అనేవాడు ఇలాగే ఉంటాడేమో!? ఆ మహాభక్తుడే నిజంగా కాకతీయ నాట్యమందిరానికి వచ్చాడేమో!? ఆ ముఖంలో భక్తిభావం.. తన తండ్రిలోని రాక్షసత్వం తెలిసినప్పటి బాధ.. కలగలిసిన ముఖంతో ఆ పసివాడు.. రక్షించాల్సిందిగా నారాయణున్నే చూస్తున్నట్లు తనవైపే చూడటం.. గణపతిదేవుడు గుర్తించాడు.

# తీకు వీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం..

'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు'



అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.

# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గొనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కోని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

# విడిపోయిన జంట

విద్యలకు సరస్వతి అయిన పద్మినిని.. విద్యాధికుడైన గురుదత్తుడు వివాహం చేసుకున్నాడు. అయితే దుర్గానగరం అధిపతి సురూపుడు అక్రమంగా పద్మినిని వాంఛించాడు. ఆమె కుటుంబాన్ని కష్టాలపాలు చేస్తానని బెదిరించాడు. దాంతో పద్మిని, ఆ రాజును వధించింది. పద్మిని, గురుదత్తుడు ఆ నగరం నుంచి పారిపోయారు.తెల్లవారేసరికి కూతురు, అల్లుడు కనిపించక పోయేసరికి.. కుముదాంగదుడు నెత్తిన పిడుగుపడ్డట్లు నిశ్చేష్టుడయ్యాడు.అటువైపు సురూపుడు కనిపించక రాచనగరులో అలజడి చెలరేగింది. రాజుకోసం భటులు నలుమూలలా గాలించారు. చివరికి కుముదాంగదుడి ఇంటి సమీపంలోని పెంటకుప్ప మీద సర్వాభరణ విభూషితుడైన సురూపుని శవం కనిపించింది. 'పీడ విరగడైంది'.. అనుకున్నవారే కానీ, 'అయ్యోపాపం!'.. అన్నవారు లేరు.సురూపునికి వారసులు లేకపోవడం వల్ల అతని మరణవార్త వెంటనే చక్రవర్తి అయిన గజేంద్రవాహనునికి తెలియజేశారు. మంత్రులనే అధికారులుగా నియమిస్తూ ఆజ్ఞలు వెలువరించాడు చక్రవర్తి.సురూపుణ్ని గురుదత్తుడు, పద్మినియే చంపి ఉంటారనే అనుమానంతో.. 'వాళ్లెక్కడకు వెళ్లారు?' అని.. కుముదాంగదుడిని వేధించసాగారు అధికారులు.'నాకేం తెలియదు బాబోయ్!' అని ఎన్నిసార్లు చెప్పినా నిపించుకోకుండా.. అతనికి గృహనిర్బంధ శిక్ష విధించారు. పదిరోజుల తరువాత గదాధరుడు వచ్చాడు. కుముదాంగదుణ్ని ఓదార్చి, తనకోసం గురుదత్తుడువదిలివెళ్లిన ఉత్తరాన్ని చదువుకున్నాడు. అందులో ఇలా ఉంది.. 'నలుడు, రాముడు, పాండవులు కూడా అనేక కష్టాలపాలు కాలేదా?! వాటిని పోగొట్టుకోవడానికి వారు ఏ మార్గంలో నడిచారో, మేమూ ఆ మార్గాన్నే ఆశ్రయిస్తున్నాం'.. ఆ ఉత్తరాన్ని చదివిన గదాధరుడు.. "దీని ప్రకారం మనవాళ్లిద్దరూ అడవిబాట పట్టినట్లు అర్థమవుతున్నది. నేను వారిని వెతికి వస్తాను. మీరు జాగ్రత్తగా ఉండండి!" అని చెప్పి వెళ్లిపోయాడు. దుర్గానగరానికి ఉత్తరాన దుర్గమారణ్యాలు ఉన్నాయి. వలయాకారంలోని పర్వతాలే పెట్టని కోటలుగా.. ఆ అడవిలో అనేక కోయపల్లెలు ఉన్నాయి. ఆ అడవుల గురించి పూర్తిగా తెలిసినవారికే కానీ ఇతరులకు, అక్కడ పల్లెలు ఉంటాయని తెలియనే తెలియదు.



గురుదత్తునికి, పద్మినికి అటువంటి ఒక కోయపల్లెలో ఆతిథ్యం దొరికింది. అక్కడే ఒక పాకవేసుకుని వాళ్లిద్దరూ జీవించసాగారు. ఆ కోయవారికి కలిగిన నైపుణ్యాలలో.. అడవిలో దొరికే ఆకులతో చాపలు, బుట్టతట్టలు అల్లడం కూడా ఒకటి.పద్మిని, గురుదత్తుడు ఆ పనులు నేర్చుకున్నారు. వాటితోపాటు అడవిలో దొరికే నారలతో విచిత్రమైన తివాసీలను తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ వస్తువులను సమీప గ్రామాలలో అమ్ముకుని రావడం వల్ల కోయవారికి ఎంతో ధనం లభించేది. ఆ డబ్బును పద్మిని, గురుదత్తుడు ఆశించేవారు కాదు. వారి సేవలను మాత్రమే అంగీకరించేవారు.

వాళ్లకు ఆ అరణ్యమే ఉద్యానంలా, కొండలే క్రీడాస్థలాలుగా అనిపించసాగాయి. అలా కాలం గడుస్తుండగా.. కొంతకాలానికి పద్మిని గర్భిణి అయింది.ఒకనాడు గురుదత్తుని ఒడిలో తలపెట్టుకుని.. "స్వామీ! నా వల్లనే కదా మీరిన్ని కష్టాలు పడాల్సి వచ్చింది" అని కన్నీరు కార్చసాగింది పద్మిని.అప్పుడు గురుదత్తుడు ఆమె తల నిమురుతూ.. "నీ కష్టంతో పోలిస్తే నా కష్టం ఏ పాటిది? అయినా కాలం ఎప్పుడూ ఒకే రీతిగా ఉండదు. హరిశ్చంద్రాదులు, ఇంద్రాది దేవతలు సహా కర్మసూత్రాన్ని దాటిన వారు ఎవరూ లేరు. దైవం ఎటు వంచితే అటు వంగి నడవాల్సిందే కానీ, ముక్కుసూటిగా పోవడానికి మనకేమీ స్వతంత్రం లేదు. మనకూ ఒకనాటికి మంచి రోజులు వస్తాయి" అని ఓదార్చాడు.

పద్మినికి క్రమంగా నెలలు నిండాయి. ఆమెకు రేపో మరునాడో ప్రసవం కావాల్సి ఉన్నది. అటువంటి సమయంలో గురుదత్తుడు ఒక వింతైన తివాసీ అల్లడానికి పూనుకున్నాడు. దానికోసం మృదువైన పిట్టరెక్కలు కావాల్సి వచ్చాయి. అందువల్ల వనచరులతో కలిసి గుట్టల మీదికి వెళ్లాడు గురుదత్తుడు. అక్కడ పిట్టరెక్కల కోసం వెతుకుతుండగా.. ఒక పాము గదాధరుణ్ని కరిచి పారిపోయింది. దాని విషశక్తి ఎంతటిదో కానీ, కాటువేసిన నిమిషంలోనే అతనికి తెలివి తప్పింది. అతని తోటివారు మందుచెక్కల కోసం గూడేనికి పరుగులు పెట్టారు.

వారిలో ఒకడు.. "అయ్యవారిని పురుగు కుట్టిందమ్మా! తెలివి తప్పింది" అంటూ పద్మినికి చెప్పేశాడు. అప్పుడు ఆమె గుండెలు బాదుకుంటూ వారి వెంట బయల్దేరింది.ఒకచోట చిన్న మెట్ట ఎక్కుతుండగా ఆమెకు ప్రసవ వేదన మొదలైంది. తోడుగా వచ్చినవారిలో ఒకడు పల్లె స్త్రీలను తీసుకురావడం కోసం వెళ్లగా, మిగిలినవారు గురుదత్తుని కోసం వెళ్లారు.

ఆ ఒంటరివేళలో ఆమెకు చక్కని కుమారుడు పుట్టాడు. కష్టమైన కానుపు కావడంతో ఆమెకు పూర్తిగా తెలివి తప్పింది. కొంతసేపటికి అక్కడికి వచ్చిన వాళ్లకు.. ఆమె ఒక్కతే కనిపించింది. పుట్టిన పిల్లవాడు లేడు. కిరాత స్త్రీలు పద్మినికి తగిన ఉపచారాలు చేసి, ఎత్తుకుని పల్లెకు మోసుకుపోయారు.

సాయంత్ర సమయానికి పద్మినికి స్పృహ వచ్చింది.

"నా కొడుకెక్కడ?" అని అడిగితే.. "నీకు కానుపు అయ్యింది కానీ, నీ కొడుకు ఏమయ్యాడో కనిపించలేదమ్మా!" అని సమాధానం చెప్పారు వాళ్లు.

పద్మిని పంటిబిగువున కన్నీరు కార్చింది.

"ఆయనకు ఎలా ఉంది?" అని అడిగింది."అయ్యవారు కూడా కనిపించలేదమ్మా" అని బిక్కుబిక్కుమంటూ చెప్పారు వాళ్లు. "మేం వెళ్లేసరికి ఆయనక్కడ లేరు. అడవి ఏనుగు అడుగుల గుర్తులు కనిపించాయి. దానికోసం అడవంతా గాలించాం! ఎక్కడా అయ్యవారు లేరు కానీ, ఒక అడవి ఏనుగు చచ్చిపడి ఉంది" అని వివరించారు.పద్మినికి గుండె బద్దలైపోయింది. పుట్టిన వెంటనే కన్నకొడుకుని, అదే రోజున కట్టుకున్న మొగుణ్ని కోల్పోవడంతో.. ఆమెకు ఒక్కసారిగా లోకం చీకటైపోయింది. భర్త తిరిగి వస్తాడన్న ఆశతో ఆమె ప్రాణాలు నిలబెట్టుకుంది.ఆమెపై అభిమానంతో పల్లెవాసులే ఆమెను పోషించసాగారు. కానీ, రోజులు గడిచేకొద్దీ పద్మిని వెర్రిదానిలా మారిపోయింది. ఆమె మంచిచీర ధరించి ఎరుగదు. ఎవరైనా ఇచ్చిన పండ్లు ఫలాలు తోచినప్పుడు తినడమే కానీ, స్వయంగా వండుకుని తిని ఎరుగదు.నాలుగైదేళ్ల కాలం గడిచేసరికి ఆమెను పూర్తిగా నిరాశ ఆవరించింది. కోయగూడెం వదిలి, అరణ్యమార్గంలో తోచిన దిక్కుకు నడుస్తూ పోయింది. చాలా కష్టాలు పడుతూ, ఒంటరిగా అలా ఎంతకాలం నడిచిందో కానీ, చివరికి ఒక పట్టణం చేరుకుంది.అక్కడో వీధిలో రత్నాంగి అనే భోగకాంత.. తన ఇంటిముందు నిలబడి నీళ్లు తెచ్చే పనికత్తె కోసం ఎదురు చూస్తున్నది.పద్మిని పిచ్చివాటాన్ని కనిపెట్టి, దగ్గరికి పిలిచింది. మలినమైన దుస్తులలో కూడా స్పష్టంగా ఉట్టిపడుతున్న ఆమె తేజస్సును చూసి అచ్చెరువొందుతూ.. "అమ్మీ! ఎవరు నువ్వు?! నాకో ఉపకారం చేసి పెడతావా? తప్పుగా అనుకోకు సుమా! ఈ కడవతో ఆ చెరువునుంచి నీళ్లు తెచ్చిపెట్టగలవా?" అన్నది.

పద్మిని మారుమాట్లాడకుండా కడవ పుచ్చుకుని చెరువుకు వెళ్లింది. శుభ్రంగా స్నానం చేసి నీళ్లు తెచ్చింది. ఆ లోపుగా రత్నాంగి కొన్ని బిందెలు ఖాళీ చేసి ఉంచింది. వరుసగా పది కడవల నీళ్లు తెచ్చి పోసింది పద్మిని.

ఆమెకు కొంత ఆహారం తెచ్చిపెట్టింది రత్నాంగి.

"అమ్మీ! నువ్వు నా దగ్గర ఉండిపో. నీకు నీచపు పనులు చెప్పను. రోజూ నీళు తెచ్చిపెడితే చాలు. అన్నం పెడతాను. చీరలిస్తాను" అన్నది.

పద్మిని మౌనంగా తలాడించింది. ఆనాటినుంచి ఆ ఇంటిలోనే ఉండిపోయింది. ఆ తరువాత ఏడెనిమిది సంవత్సరాలు కాలగతిలో కలిసిపోయాయి.

పద్మిని, గురుదత్తుడు నివసించిన కోయపల్లెకు నాలుగు క్రోసుల దూరంలో మరో కొండపల్లె ఉంది. ఆ పల్లెలో కోయలు, చెంచులు, బోయలు నివసిస్తుండేవారు. వాళ్లు కూడా చాపలు, తట్టబుట్టలు అల్లుతుండేవారు. కానీ, తాము అల్లిన వాటికంటే పద్మిని, గురుదత్తులు అల్లిన వింత చాపలకు, తివాసీలకు అధిక ధరలు పలుకుతుండటంతో.. వాటిని తెచ్చుకుని ఎదురుగా పెట్టుకుని, ఆ విద్య తామూ నేర్చుకోవాలని వాళ్లెంతగానో ప్రయత్నించారు. కానీ, ఎందుకో వారికి ఆ విద్య అబ్బలేదు.చివరికి ఆ పల్లెలోని చిరుతపులి అనే బాలునికి ఆ విద్య ఒంటపట్టింది. పదమూడేళ్ల వయసు వచ్చేసరికి.. పాతవాటికంటే ఇంకా అందమైన తివాసీలు అల్లడం మొదలుపెట్టాడు వాడు. వాటికి చుట్టుపక్కల గ్రామాల్లో అధిక ధరలు పలికేవి.కాలక్రమంలో వాడు ఆ విద్యలో రాటు తేలాడు. ఒకసారి వాడు.. పిట్టరెక్కలతోనూ, మేకబొచ్చుతోనూ, మృదువైన ఆకులతోనూ అందమైన కొన్ని తివాసీలు అల్లాడు.తండ్రి వద్దకు వెళ్లి.. "వీటిని పల్లెల్లో కాకుండా, పట్నానికి తీసుకుపోతే ఇంకా మంచి డబ్బొస్తుందయ్యా! ఈసారి మనవాళ్లతోపాటు నేను కూడా వెళ్తాను. నన్ను పంపించవూ" అని చెప్పి ఒప్పించాడు.

కొంతమంది స్నేహితులతో కలిసి, ఉదయార్కుడు అనే మహారాజు పాలిస్తున్న ఆర్యమపురం అనే నగరానికి వెళ్లాడు చిరుతపులి. ఏ వస్తువుకు ఎంత వెల చెప్పాలో తెలియక, తక్కువ ధరలే చెప్పడంతో తెచ్చిన వస్తువులన్నీ వెంటవెంటనే అమ్ముడుపోయాయి.

ఒక పెద్ద తివాసీ మాత్రం మిగిలింది. వింత తివాసీలు అమ్మకానికి వచ్చాయని తెలుసుకున్న రత్నాంగి, పరిచారికతో కబురు చేసింది.

చిరుతపులి ఆమె ఇంటికి వెళ్లాడు. రత్నాంగి నవ్వుతూ ఎదురొచ్చి, లోనికి తీసుకుపోయింది. తన ఇంటిలోని వింతలన్నీ చూపెట్టింది.వాడు బిత్తరపోయి చూస్తుండగా బుగ్గలమీద వేళ్లు విరిచి.. "అబ్బో! గట్టి మనసువాడివే! లేకపోతే నా వేళ్లు చప్పుడు కాకుండా ఉంటాయా?" అన్నది కళ్లు గిరగిరా తిప్పి, కిలకిలా నవ్వుతూ.చిరుతపులికి ఒళ్లు ఝల్లుమంది. పులకలు పుట్టాయి. అయోమయంగానే తివాసీ పరిచాడు."బాలుడా! దీని వెల ఎంత చెప్పావ్?!" అని అడిగింది బుగ్గపై వేలు రాస్తూ.

"అందరికీ నూరుమాడలు చెప్పాను. నీకైతే.." అంటూ నీళ్లు నమిలాడు వాడు.

"నేను అంతకంటే ఎక్కువిస్తాను. నీకేం కావాలంటే అదే ఇచ్చేస్తాను" అన్నది రత్నాంగి తన కులవృత్తిని ప్రదర్శిస్తూ.

ఆ చేష్టలతో ఆ అమాయక బాలుడికి మతిపోయింది. చివరికి.. 'నాకు నువ్వే కావాలి' అని వాడిచేత అనిపించుకుని.. "చీకటి పడగానే వచ్చెయ్. నీకోసం సిద్ధంగా ఉంటాను!" అన్నది రత్నాంగి.తివాసీని అక్కడే వదిలేసి, మొలక మీసాలను దువ్వుకుంటూ వెళ్లిపోయాడు వాడు.చిరుతపులి వెళ్లిన క్షణం నుంచి రత్నాంగికి జ్వరం వచ్చినట్లు అనిపించసాగింది. సాయంత్రం కావస్తుండగా.. 'అయ్యయ్యో! ఆ పిల్లాణ్ని రాత్రికి రమ్మన్నాను. వాడి కోరిక తీర్చకపోతే, ఆ తివాసీ పట్టుకుపోయినా పోతాడు. ఏమిటి చేయడం!?' అని దీర్ఘంగా ఆలోచించింది.చివరికి ఒక నిశ్చయానికి వచ్చి పద్మిని వద్దకు వెళ్లింది.

"అమ్మీ! ఈవేళ ఒక కోయపిల్లవాడు చక్కటి తివాసీ ఒకటి అమ్మకానికి తెచ్చాడు. ఎంత గొప్పగా ఉందనుకున్నావు.. రా చూద్దాం" అని తీసుకుపోయింది.

ఆ తివాసీ చూడగానే పద్మినికి గతమంతా కండ్ల ముందు కదలాడింది.

'ఇటువంటి తివాసీని నేను, గురుదత్తుడు తప్ప మరెవ్వరూ అల్లలేరు. ఈ పిల్లవాడు ఎవరై ఉంటాడు?' అని ఆలోచించ సాగింది.

పద్మిని బుగ్గలు పుణుకుతూ.. "ఒసే అమ్మీ! దీన్ని అమ్మడానికి వచ్చిన పిల్లాడు రాత్రికి పడకకు వస్తానని చెప్పి పోయాడు. వాణ్ని సంతోషపెట్టకపోతే ఇంత చక్కని తివాసీ చెయ్యిజారి పోతుంది. ఇంతకాలం నుంచి నిన్ను సాకుతున్నా, ఇలాంటి పనులకు నిన్నెప్పుడూ నియోగించలేదు. ఈ ఒక్కసారికీ నీకు తప్పదు. అదుగో ఆ చీర కట్టుకో! ఆ నగలు పెట్టుకో! నీకు అట్టే కష్టం ఉండదు. ఉత్త చంటిపిల్లాడు వాడు. మాటలతో పొద్దుపుచ్చినా సరిపోతుంది" అన్నది బతిమాలుతూ.

మరో సందర్భంలో అయితే పద్మిని ఏమని సమాధానం చెప్పేదో కానీ, ఆ వచ్చిన పిల్లవాడు ఎవరో తెలుసుకోవాలనే ఉద్దేశంతో 'సరే!' అన్నది. కానీ, ఆమె చెప్పినట్లుగా చీర, నగలు మాత్రం ధరించలేదు.

మాసిన చీరతోనే గదిలో ఓ మూల కూర్చుని నిరీక్షించసాగింది. అనుకున్న సమయానికి చిరుతపులి రానేవచ్చాడు.

అతణ్ని చూడగానే పద్మినికి పాలు చేపునకు వచ్చాయి.

## చున్నీ దాచిపెట్టి అప్సరసను లగ్గం చేసుకుంటే.. నిజం తెలిసి మొగులు మీదికి ఎగిరిపోయింది!



ఎన్కట ఒక ఊర్లె ఒక పిలగాడు ఉండెటోడు. ఆని పేరు జగను. ఆనికి అయినోల్లంట ఎవ్వలు లేరు. పని దొరికితే శేసుకునుడు, దినుడు. దొరకన్నాడు శెర్ల నీళు దాగి పండుడు. గంతే! అప్పుడప్పుడు అంట జేసుకొని దింటుండె. ఒకపారి అంట జేసుకుందామని పొయ్యికాడికి వొయ్యేటాల్లకు పొయ్యిల కట్టెలు మాయమైనయి. కట్టెలు దెచ్చుకుందమని గొడ్డలి వట్టుకొని జంగల్‌కు వోయిండు. ఆ యాళ్ల కొన్ని కట్టెలు ఎక్వ గొట్టుకున్నడు. జరంత ఆల్శమైంది. మోపెత్తుకొని వోతుంటె.. ఆగుకాడ నీళ్లల్ల ఆడుకుంటున్న అచ్చరసలు కనిపిచ్చిండ్లు. మెల్లగ వోయి అండ్ల ఒకామె ఓనిని తీసుకొని మోపుల దాశివెట్టిండు. అంతట్లకే పొద్దుగుంకె వరకు ఆల్లు జల్దిజల్ది ఆల్ల లోకంలకు వోయెతందుకు తయారు గావట్టిండ్లు. ఈడు ఒక ఓని దాశివెట్టె గదా! అందరు వోయిండ్లు గని.. ఆఖరామెకు ఓని లేకపోవుట్ల మొగులుమీదికి ఎగురరాలే! ఆమె అటీటు జూత్తుంటె.. ఈడు మందలిచ్చి, ముచ్చట అర్సుకొని ఇంటికి దోల్కవోయిండు. కొన్నొద్దులకు ఆల్లిద్దరు లగ్గం సుత జేసుకున్నరు. ఒకపారి సాయిమాను సదుర్తుంటె అచ్చరసకు ఆమె ఓని గనిపిచ్చింది. ముచ్చటంత ఎరికైంది. జగను రాంగనే.. ఇయ్యరమయ్యర తిట్టి, మొగులు మీదికి ఎగిరిపేయింది. ఏడ్శిఏడ్శి జగను పిసోడైండు. ఆని గోస సూడలేక.. "ఎయ్యి మంచి పనులు జేత్తె.. మా లోకంలకు దోల్కవోత!" అంట జెప్పింది అచ్చరస. ఆడు గట్లనే జేసిండు. ఈమె గూడ ఆన్ని ఆల్ల లోకంలకు దోల్కవోయింది. ఆల్ల లోకంల దోసకాయ దింటె అరదలత్తయి. అది దెల్వక మనోడు దూపై దోసకాయ దిన్నడు. ఎంబటే.. అరదలచ్చి అందరు నపరోదిక్కు కొట్టుకవోయిండ్లు. అట్ల ఈల్లిద్దరు శెరోదిక్కు వోయిండ్లు. మనకు మొగులు మీద గనిపిచ్చే 'ఛాయాపథం' సుక్కలు ఈల్లిద్దరేనుల్లా!

## కమెడియన్లు పట్టుకునే హార్మోనియం ఏంది నేర్చుకునేది..

# హీరోయిన్లు మీటే వీణ కదా నాక్కావల్సింది!



నాకు పాడటం నేర్పాలని ఆ సంగీతం మాస్టారు ఎంతో ఓపికగా ప్రయత్నించాడు. నా టోన్ ఒక రఫ్ స్టోన్ అని గ్రహించి.. గాత్ర సంగీతం కాకుండా, వాద్య సంగీతం నేర్చుకుంటే మంచిదని నిర్ణయించాడు. నాన్నతో చెప్పి హార్మోనియం కొనుక్కోమని సలహా ఇచ్చాడు. నాదైన పద్ధతిలో ఆ ప్రయత్నాలు మొదలుపెట్టాను.నాకెందుకో ఆ హార్మోనియమే నచ్చదు. సినిమాల్లో హార్మోనియం వాయించే వాళ్లు పాన్ నములుతూ, గిరజాల జుట్టుతో ఉండేవారు. ఎక్కువగా హాస్యనటులు పోషించిన పాత్ర అది! 'వీణ ఎంత అందంగా ఉంటది! వయోలిన్ ఇంకెంత అందంగా ఉంటది! హార్మోనియం ఏంది నేర్చుకునేది?' అని మనసులో అనుకున్నాను.

నా కళ్ల ముందు రాఘవేంద్రరావు సినిమాల్లోలా వెయ్యి బొబ్బిలి వీణలు, రెండువేల తంజావూరు వీణలు కదిలివెళ్తున్నాయి. అందమైన చీరలు కట్టుకుని, తమ నాజూకు చేతుల్తో వీణలు వాయిస్తున్న సినిమా హీరోయిన్లే కనిపించేవారు. కాకపోతే ఆయన.. "అన్ని సంగీత వాద్యాలకు మూలం హార్మోనియం. ముందు హార్మోనియం నేర్చుకుంటే.. తర్వాత అన్నీ వాటంతటవే ఈజీగా వస్తాయి" అని మా నాన్నను కన్విన్స్ చేశాడు. 'సరే! ఏదో ఒకటి ఏడుద్దాం!' అనుకొని.. హార్మోనియం కొనుగోలు కోసం ఖజానా నుంచి నిదులు విడుదల చేయాల్సిందిగా నాన్నను కోరాను. ఆయన దాటవేసే ధోరణిలో ఉండటంతో.. ఇక లాభం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలో అమ్మకు టెండర్ పెట్టాను. "నేను మొదలే చెప్పిన కదా! నువ్వు ఇప్పుడు ఈ సంగీతం నేర్చుకోవడం అవసరమా! అన్నీ పనిలేనివి నా నెత్తిమీదికి తెస్తవు. ఇప్పుడు ఆ హార్మోనియం అంటే ఉత్తగొస్తదా?! దానికి బొచ్చెడు పైసలు గావాలె! మన దగ్గర లేవు.. ఒద్దే అంటె ఇన్నవా! ఓ ఆఠాణో రూపాయో ఉంటె దాచుకోవాలె గానీ.. గిట్ల దండుగ జేసుకుంటరా?!" అంటూ అమ్మ తీవ్రంగా ప్రతిఘటించింది. కానీ, నేను అస్సలే వినలేదు. 'ఎలాగైనా సరే.. హార్మోనియం కొనాలి. ఆ సంగీతం అంతు చూడాలి!' అనుకున్నాను. "అమ్మా! కొనవా!?.. అమ్మా! కొనవా!?.. అమ్మా! కొనవా!?.." అంటూ వెంటబడ్డాను. మొత్తానికి అమ్మ ఎట్లా చేసిందో ఏం చేసిందో గానీ, అత్యవసర నిధిలోంచి డబ్బులు తీసి ఇచ్చింది. ఆ మర్నాడే.. ఆయన ఎక్కడిదో డొక్కు సెకండ్ హ్యాండ్ హార్మోనియం తీసుకొచ్చాడు. మళ్లీ పొద్దున్నే ఆయన రావడం.. ఓ చాప వేసుకుని కూర్చోవడం.. హార్మోనియం పెట్టె దాంట్లో పెట్టడం.. నేను తయారై వచ్చి ఆ హార్మోనియం వాయించడం మొదలైంది. నేను వాయిస్తూ ఉంటే ఆ హార్మోనియం మెట్లు ఊడి చేతులోకి రావడం.. ఆయన "అయ్యయ్యో! జాగ్రత్తగా చూసుకోవాలమ్మా!" అంటూ మళ్లీ అమర్చడం జరిగేది. "ఆ హార్మోనియం మీ సంగీత చక్రవర్తిదే ఉన్నట్టుంది. పైసలు అవుసరం ఒచ్చినయి గావొచ్చు.. మీ జాలి గుండె కనిపెట్టిండు. మన దగ్గర ఆరు వందలు తీసుకొని, ఆ డొక్కు హార్మోనియం అంటగట్టిండు" అని నాన్నతో అమ్మ నవ్వుతూ అంటుంటే.. ఏమీ అనలేక నాన్న కూడా నవ్వేవాడు. మొత్తానికి నేను కీర్తనల దాకా వచ్చాను. ఆ హార్మోనియం మీద నేను కొన్ని ప్రయోగాలు కూడా చేశాను. అందులో ఆయన చెప్పని పాటలు కూడా దాని మీద వాయించడం మొదలుపెట్టాను. "ఇదేమిటి? ఇంత బాగా వాయిస్తున్నావ్? ఈ పాట నేను నేర్పలేదే?" అనేవాడు కొంచెం హాశ్చర్యపోయి. "అవును మాష్టారూ! నేనే ట్రై చేసిన!" అనేదాన్ని. ఆయనకు కూడా అంతగా సంగీతం ఏమీ రాదని కొద్దిరోజుల్లోనే నాకర్థం అయింది. నేను.. 'మేష్టారూ!' అని పిలవాలని ఆయన కోరిక! తెలంగాణలో శాస్త్రీయ సంగీతాలే తక్కువ. జానపదాలు ఉర్రూతలు ఊగుతుంటాయి. ఇక 'మేష్టారూ!'.. అనడం అస్సలు ఉండదు. నాకేమిటో కృత్రిమంగా అనిపించేది గానీ.. పోనీలే ఏదో సరదా పడుతున్నాడని 'మేష్టారూ!' అని పిలిచేదాన్ని.

అయితే ఈ మధ్యకాలంలో చాలా దిగ్భ్రాంతికరమైన నిజాలు తెలిశాయి. అసలు విషయం ఏమిటంటే.. ఈ సంగీత చక్రవర్తి గారు ఫుల్టోస్ మాస్టర్. కాఫీ, టీలు అస్సలు తాగడు. కానీ, వేరే ద్రవాలన్నీ సేవిస్తాడట. ఒక్క మా ఇంటికి వచ్చేటప్పుడు మాత్రం.. అదికూడా ఉదయం పూట తప్ప, ఆయన 24 గంటలు ఏక్ నిషాలోనే ఉంటాడని నాన్నకు తెలిసింది. అమ్మ వెంటనే.. "సంగీతం ఒద్దు, చట్టుబండలు ఒద్దు.. ఆ తాగుబోతు దగ్గర ఈ పిల్ల నేర్చుకోవడం అసలే ఒద్దు!" అని ఆ సంగీతం మానిపిద్దామని పట్టుపట్టింది. ఈలోగా కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టు.. ఆయనే రావడం మానేశాడు. ఊరినిండా అప్పులు చేసి ఎగ్గొట్టి.. ఎక్కడికో వెళ్లిపోయాడని అందరూ చెప్పుకొన్నారు. ఆ తరువాత కొన్నాళ్లకు మా ఊర్లోని శ్రీరామ భజన మండలివాళ్లు నాన్నకు మెల్లగా టెండర్ వేసి.. ఆ హార్మోనియం పట్టుకుపోయారు. అలా.. నా సంగీతం చెట్టెక్కింది. అక్క క్లాస్‌మేట్, మా కామన్ క్లోజ్ ఫ్రెండ్ అయిన ఇంద్రాణి (కొండపల్లి నీహారిణి అక్క), నేనూ చాలా జోకులు వేసుకునేవాళ్లం. తనకూ, అక్కకూ, నాకూ.. పాటలంటే చాలా ఇష్టం. కానీ, గాత్రశుద్ధి లేదు. అప్పట్లో 'చక్రవాకం' అనే ఓ సినిమాలో వాణిశ్రీ వీణ వాయిస్తూ .. 'వీణలోనా తీగలోనా ' అంటూ ఓ పాట పాడుతుంది. అందులో.. 'గత జన్మ శ్రుతి చేసుకున్నది.. అది ఈ జన్మ సంగీతమైనది' అని వస్తుంది. మేము ఆ పాటను గుర్తు చేసుకుంటూ.. "మనం గత జన్మలో శ్రుతి చేసుకోలేదు. అందుకే ఈ జన్మలో సంగీతం రాలేదు. అంతే!" అని నవ్వుకునేవాళ్లం.